Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 123

పేజీలు - 8 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 29, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కష్టకాలంలో కాంగ్రెస్ క్యాడర్ ను ఏకం చేశాను



4లో..

## బీజేపీ రైతుల రుణాలని మాఫీ చేయదు

**కానీ అదానీ రుణాలను మాఫీ చేస్తుంది**

**బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు**



కాంకేర్,అక్టోబర్28 : ఛత్తీస్గఢ్ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆ రాష్ట్ర ప్రజలపై హామీల వర్షం కురిపించారు. వచ్చే నెలలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఛత్తీస్గఢ్ లో కూడా ఎన్నికలు ఉన్నాయి. దీంతో ఆ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఈ రోజు కాంకేర్ జిల్లాలోని భానుప్రతాప్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల రుణాలను మాఫీ చేస్తామని శనివారం హామీ ఇచ్చారు. ప్రధాని మోడీ తప్పుడు వాగ్దానాలు చేస్తున్నారంటూ ఆరోపించారు. బీజేపీ వాళ్లు రైతుల రుణమాఫీ చేయరు కానీ, అదానీ రుణాన్ని మాత్రం మాఫీ చేయగలుగుతారని దుయ్యబట్టారు. గతంలో రైతుల రుణమాఫీ చేశాం, ఛత్తీస్గఢ్ లో రైతులు రుణాలను మరోసారి మాఫీ చేస్తామని అన్నారు. ప్రతీ బ్యాంక్ అకౌంట్ లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తానని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు చేయలేదు, కానీ నేను తప్పుడు వాగ్దానాలు చేయను, చెప్పినవి చేసిచూపిస్తానని రాహుల్ గాంధీ అన్నారు. బీజేపీ ఇద్దరు ముగ్గురు పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. మా ప్రభుత్వం రైతులు, కార్మికులకు, పేదలకు సాయం చేస్తుంటే, బీజేపీ అదానీకి సాయం చేస్తుందని విమర్శించారు.

# హ్యాట్రిక్ లక్ష్యంగా దూసుకుపోతున్న కారు

- ప్రచారంలో జోష్ పెంచిన బీఆర్ఎస్
- ప్రచారంలో దూసుకెళ్తోన్న గులాబీ దళపతి కేసీఆర్
- సుడిగాలి పర్యటనలు చేస్తున్న మంత్రి హరీష్‌రావు, కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్28 : ఓ వైపు చేరికలు మరోవైపు ప్రచారంలో జోష్ పెంచింది బీఆర్ఎస్ పార్టీ. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు కారును టాప్‌గేర్‌లో తీసుకెళ్తున్నారు. మిగతా పార్టీలకు అందనంతా వేగంగా ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. పదునైనా మాటలతో ప్రత్యర్థులను డిఫెన్స్‌లో పడేస్తున్నారు. ఇక హ్యాట్రిక్ కొట్టడమే తర్వాయి అంటున్నారు బీఆర్ఎస్ నేతలు. తెలంగాణలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. ఓవైపు గులాబీ దళపతి కేసీఆర్..రోజు 2 లేదా 3 సభల్లో పాల్గొంటూ ప్రత్యర్థుల గుండెల్లో రైలు పరుగెట్టేలా చేస్తున్నారు. మరోవైపు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ వైపు ప్రచారం నిర్వహిస్తునే.. ప్రెస్‌మీట్‌లో పార్టీ విధానాలు, ప్రత్యర్థులపై విమర్శలు చేస్తున్నారు. అటు హరీష్‌రావు కూడా రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తూ..కార్యకర్తలను సమన్వయ పరుస్తూ..గెలుపుకోసం అన్ని విధాల శ్రమిస్తున్నారు. శనివారం హైదరాబాద్‌లో ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీలపై తీవ్ర విమర్శలు చేశారు.





తెలంగాణది సమ్మిళిత, సమగ్ర, సమీకృత మోడల్ అన్న ఆయన 9 ఏళ్లలో కరవు లేదు, కర్ఫ్యూ లేదన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నమంత్రి కేటీఆర్.. ఐటీలో హైదరాబాద్, బెంగళూరును మించిపోయిందన్నారు. తెలంగాణకు బీజేపీ చేసింది గుండుసున్నా అని విమర్శించారు. అటు 6 గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం చేసేందుకు యత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇక అటు మంత్రి హరీష్‌రావు సుడిగాలి పర్యటన చేశారు. ఆదిలాబాద్, ఉట్నూరు, మిగతా 4లో..

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ద్రోహుల చేతిలోకి వెళ్ళింది

- అవినీతిపరుల పార్టీగా కాంగ్రెస్ మారింది
- స్టేషన్ ఘనపూర్ ఆత్మీయ సమ్మేళనంలో హరీష్ రావు



స్టేషన్ ఘనపూర్,అక్టోబర్28 : జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పై మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ద్రోహుల చేతిలోకి వెళ్ళిందన్నారు. అవినీతిపరుల పార్టీగా మారిందని ఆయన విమర్శించారు. నోటుకు ఓటు కేసులో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని ఆయన వ్యాఖ్యానించారు. 50 కోట్లు పెట్టి టీపీసీసీ పదవి రేవంత్ రెడ్డి కొనుక్కున్నాడని ఆ పార్టీకి చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి అంటున్నాడని మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. ఆ డబ్బులు ఓ ఎంపీ ద్వారా ఇచ్చాడని ఆరోపణలున్నాయన్నారు. ఐదు కోట్లు.. పదేకరాల భూమికి ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్నారన్నారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సగం సీట్లలో కాంగ్రెస్ కు అభ్యర్థులులేరు.. పక్క పార్టీల వైపు చూసే పరిస్థితి కాంగ్రెస్ లో ఉందన్నారు. అంతేకాకుండా.. 'సొంత నియోజకవర్గాల్లో గెలవలేని కాంగ్రెస్ నేతలు తమపై పోటీ చేస్తారట. కాంగ్రెస్ పార్టీ అంటే మోసానికి మారుపేరు. మాటలు ఎక్కువ చేతలు తక్కువ. బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి మహిళలను ఏడిపిస్తుంది. కడియం శ్రీహరి, రాజన్న నాయకత్వం లో భారీ మెజారిటీతో బిఆర్ఎస్ ను గెలిపించాలి. రాజన్న కు భవిష్యత్తు ఉంది.. ఆయన అనుచరులు ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకుంటాం. మిగతా 3లో..

# ఉమ్మడి ఆదిలాబాద్‌లోని నియోజకవర్గాల్లో టికెట్ల లొల్లి

**కాంగ్రెస్‌లో పెరుగుతున్న అసమ్మతి స్వరం**



ఆదిలాబాద్,అక్టోబర్28 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో టికెట్ల లొల్లి నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ రెండవ జాబితా అభ్యర్థుల ప్రకటనతో అసమ్మతి నేతలు తెరపైకి వచ్చారు. మూడు నియోజకవర్గాల్లో అసమ్మతి స్వరం పెరుగుతోంది. ముధోల్ నియోజకవర్గంలో టికెట్ చిచ్చు మొదలైంది. తనకు టికెట్ రాలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విజయకుమార్ రెడ్డి పార్టీ జెండాలు, కండువాలు, ఫ్లెక్సీలను తగులబెట్టారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుండా నిరాకరించిందని మనస్థాపానికి గురై కార్యకర్తలతో జెండాలకు నిప్పు పెట్టించి నిరసన వ్యక్తం చేశారు. వారం క్రితం పార్టీలో చేరిన నారాయణ రావు పాటిల్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం టికెట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో తనకు టికెట్ రాలేదని జెండాలను తగలబెడుతున్నారు. కార్యాలయాలపై రెపరెపలాడిన హస్తం పార్టీ ఫ్లెక్సీలు, జెండాలకు ఇప్పుడు నిప్పు పెట్టారు. టికెట్ వస్తుందనే ఆశ నిరాశ కావడంతో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. జెండాలు తెంచి నిప్పుపెట్టి తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. మూడు సార్లు మోసం చేసిందంటూ ఆవేదనతో బ్యానర్లు, ఫ్లెక్సీలు, ఆఖరికి వాహనాలపై ఉన్న కాంగ్రెస్ ఫోటోలను కూడా కార్యకర్తలు తొలగించారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో టికెట్ రాకపోవడంతో ప్యారాచ్యూట్ హటావో అంటూ టికెట్ రాని నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీలో టికెట్ చిచ్చు చెలరేగింది. ఆదివాసీలకు అన్యాయం చేశారంటూ టికెట్ ఆశించిన మర్సుకోల సరస్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ అమ్ముకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి ఆమె భంగపడ్డారు. ఆదివాసీలతో సమావేశంలో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ మోసం చేశారని ఆమె ఆరోపించారు. శ్యామ్ నాయక్ ఎలా గెలుస్తాడో చూస్తామని ఈ సందర్భంగా ఆదివాసీలు హెచ్చరించారు. శ్యాం నాయక్‌కు టికెట్ అమ్ముకున్నారని ఆదివాసీలు. తీవ్ర ఆరోపణలు చేశారు. తాను ఇంద్రవెల్లి సభకు 50 లక్షల వరకు ఖర్చు చేసానంటూ మరో నాయకుడు గణేష్ రాథోడ్ ఆవేదన చెందారు. పార్టీ కోసం పనిచేసే వారికి కాకుండా అక్రమాలు చేసిన నాన్ లోకల్ వ్యక్తికి టికెట్ ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో స్థానికులకే టికెట్ ఇవ్వాలని మరో వర్గం నాయకులు డిమాండ్ చేశారు. వినోద్‌కు వ్యతిరేఖంగా మరో వర్గం నాయకులు. సమావేశం అయ్యారు.

# బడుగు బలహీవర్గాలకు భాజపా పెద్దపీట

**ధర్మపురి భాజపా అభ్యర్థి సోగాల కుమార్**

(రామ కిష్టయ్య సంగన భట్ల)

(ప్రజామంటలు) : భారతీయ జనతా పార్టీ ఉన్నత వర్గాల పార్టీ అనే అపప్రథ చాలా కాలంగా ఉందని, అయితే వాస్తవంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని, భాజపా దళిత మోర్చా జాతీయ కార్యదర్శి, ధర్మపురి శాసనసభా స్థాన భాజపా అభ్యర్థి సోగాల కుమార్ స్పష్టం చేశారు. భాజపా టిక్కెట్ దక్కించుకున్న సందర్భంగా శనివారం కుమార్, ధర్మపురి క్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కర్నె అక్కపెల్లి కళ్యాణ మంటపంలో మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తే, వెనకబడిన వర్గాల నేతకే ముఖ్యమంత్రి పదవి ఇస్తామని అమిత్ షా సూర్యాపేట సభలో ప్రకటించడాన్ని బట్టి భాజపాకు బిసిల పై గల ప్రేమ స్పష్టం అవుతుందన్నారు. అవకాశాలు వచ్చిన సందర్భంలో మైనారిటీ వర్గానికి చెందిన అబ్దుల్ కలామ్ ను, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రామనాథ కోవింద్ ను, ఆదివాసీ మహిళ ముర్మ లను భారత దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవులను అలంకరింప చేసిన ఘనత భాజపాకు ఉందన్నారు. ప్రస్తుత నరేంద్ర మోడీ కేంద్ర మంత్రి వర్గంలో 27మంది ఓ బీ సీ లు, 12మంది ఎస్సీ, 6గురు ఎస్టీ, 8మంది మహిళలు ఉన్నారని గుర్తు చేశారు. మోడీ పాలనలో తెలంగాణ రాష్ట్రంకు 9లక్షల కోట్ల నిధులు కేటాయించారని, 6320 కోట్ల నిధుల కేటాయింపు తో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ని తెరిచిన గొప్పదనం మోడీ సర్కారుదే నన్నారు. తద్వారా 4వేల మెగావాట్ల విద్యుత్ తెలంగాణకే కేటాయింపు చేసిన నేపథ్యాన్ని వివరించారు. డబుల్ ఇంజన్ సర్కారు ఉంటే అభివృద్ధి మరింత సానుకూలంగా సాగగలదన్నారు. తాము 2009లో ధర్మపురి శాసనసభ సాధారణ ఎన్నికలలో పోటీ చేసి 26, 712ఓట్లు పొందడం జరి గిందని, 2018లో పెద్దపెల్లి ఎంపీగా పోటీ చేసి 90వేల ఓట్లు సాధించామన్నారు. ఈసారి రాష్ట్రంలో భాజపాకు అనుకూల వాతావరణం ఉందన్నారు. సంగేపు గంగారాం, పిల్లి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, బెజ్జారపు లవన్, నారవేని మూర్తి, సత్యం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజానాడి




# నల్గొండ జిల్లాలోని 12 స్థానాల్లో హస్తందే గెలుపు

**ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



నల్గొండ,అక్టోబర్28 : నల్గొండ జిల్లాలోని 12 స్థానాల్లో హస్తందే గెలుపు అని ధీమా వ్యక్తి చేశారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నాయకులకు కోసం కాకుండా 4 కోట్ల మంది ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఉందని, నల్గొండ జిల్లాలోని 12 స్థానాల్లో హస్తందే గెలుపు అన్నారు. భువనగిరిలో 40 ఏళ్ల చరిత్ర తిరగరాయాలన్నారు. ఎంత కష్టపడాలన్న 33 రోజులు మాత్రమే ఉందని, పోలింగ్ వరకు ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ కు ఓటు వేయ్యండి తర్వాత ఐదేళ్లు మీ కోసం మేమం కష్టపడతామని వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. నాకు 27 ఏళ్ల అనుభవంతో చెబుతున్న కాంగ్రెస్ గెలుపు మీ బాధ్యత అని, అనిల్ రెడ్డి ఈ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతున్నానన్నారు కోమటిరెడ్డి. తెలంగాణ ఇచ్చిందని ఆనాడు కాళ్లు మొక్కిన కేసీఆర్ ఈనాడు కాంగ్రెస్ గ్యారెంటీ లేని పార్టీ అంటున్నాడని, తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని వదులుకున్నానని ఆయన వెల్లడించారు.

# మునుగోడు కాంగ్రెస్‌లో ముసలం

- మునుగోడు టికెట్ రాకపోవడంతో చలమల అసంతృప్తి
- కార్యకర్తలతో చలమల కృష్ణారెడ్డి కీలక సమావేశం

హైదరాబాద్,అక్టోబర్28 : తెలంగాణలో ఎన్నికల వేళ ఆయా పార్టీలు బరిలోకి దించే అభ్యర్థుల జాబితాలను విడుదల చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు రగులుతున్నాయి. దీంతో.. మునుగోడు కాంగ్రెస్ లో ముసలం మొదలైంది. తనకు మునుగోడు టికెట్ రాకపోవడంతో కార్యకర్తలతో కీలక సమావేశం ఏర్పాటు చేశారు పీసీసీ కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి. భవిష్యత్తు కార్యాచరణపై కార్యకర్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో ముసలోల్లదే నడుస్తుందని, తనకు టికెట్ రాకుండా నల్గొండ పెద్దలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పాల్వాయి స్రవంతి అడ్డుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా.. 'కాంగ్రెస్ పార్టీ కి క్యాన్సర్ లాంటి వాళ్ళు కోమటి రెడ్డి బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి. నేను రేవంత్ రెడ్డి వర్గం కాబట్టి జిల్లా సీనియర్లు టికెట్ రాకుండా అడ్డుకున్నారు. టికెట్ సర్వే ఆధారంగా వస్తుంది అనుకున్న. కాంగ్రెస్ పార్టీ లో ఎదగాలంటే గాంధీ భవన్ లో ప్రెస్ మీట్ లు పెట్టాలి. ఢిల్లీ నాయకుల కాళ్ళు మొక్కాలి. నాయకులకు మొక్కులు చెల్లించాలి. 15 నెలల కింద కాంగ్రెస్ జెండా కింద పడేసి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ లో వుండి బిజెపి కి ఓట్లు వేయించింది కోమటిరెడ్డి వెంకటరెడ్డి. వెంకట్ రెడ్డి కుళ్ళు రాజకీయం వల్లనే నాకు టికెట్ రాలేదు. ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలిస్తే వెంకట్ రెడ్డి కూడా బీజేపీ పార్టీ లోకి వెళ్ళేవాడు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంతో మంది నాయకులను రోడ్డు పై పడేసి వాళ్ళ రక్తం తాగుతున్నాడు. వాళ్ళ డబ్బుల తో దానధర్మాలు చేస్తున్నావ్. మీకు, మీ కుటుంబ సభ్యులకు రెండేసి టిక్కెట్లు కావాలి.. వేరే వాళ్ళు మీముందు ఎదగవద్దు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తల పై కేసులు పెట్టించిన చరిత్ర రాజగోపాల్ రెడ్డిది. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పెద్దలకు చెబుతున్న ఇప్పటికైనా మీ సీట్లను త్యాగం చేసి బీసీ నాయకులకు టిక్కెట్లు ఇవ్వండి. మొదటి జాబితాలో మొదటి పేరు వున్న నన్ను ఇప్పుడు పేరు లేకుండా చేశారు. సేవ్ మునుగోడు నినాదంతో ఈ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్తాను.' అని చలమల కృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.

## పదవుల కోసం దిగజారిన తుమ్మల : మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం,అక్టోబర్28 : పదవుల కోసం మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధమస్థాయికి దిగజారారని మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. కేసీఆర్ గురించి తుమ్మల ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం బాధాకరమన్నారు. 2014లో మంత్రి పదవి ఇచ్చి ఉండకపోతే తుమ్మల ఇంటికే పరిమితమయ్యేవారని విమర్శించారు. ఖమ్మంలో బీఆర్ఎస్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్రతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు. తుమ్మలపై ఆధారపడి కేసీఆర్ అధికారంలోకి వచ్చారా అని ప్రశ్నించారు. తానే కేసీఆర్‌కు మంత్రి పదవి ఇప్పించినట్లు ఆరోపిస్తున్నారని అది చాలా హాస్యాస్పదమన్నారు. కేసీఆర్, తుమ్మల నాగేశ్వర రావు ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చారని చెప్పారు. కేసీఆర్ వల్లే తుమ్మలకు మంత్రి పదవి వచ్చిందని తెలిపారు. గత ఎన్నికల్లో తుమ్మల ఓటమికి ఉపేందర్ రెడ్డికి డబ్బులు ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారని విమర్శించారు. తుమ్మలకు టికెట్ ఇచ్చి ఓటమి కోసం డబ్బులిస్తారా అని ప్రశ్నించారు. అంతకన్నా ఆయనకు టికెట్ ఇవ్వకపోతే సరిపోయేది కదా అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు ఎప్పుడూ జై తెలంగాణ అనలేదని విమర్శించారు. తెలంగాణ నినాదం చేసినవారిని జైలుపాలు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## పార్టీలో హాఫ్ టిక్కెట్లుగాళ్లకు కూడా టిక్కెట్లు ఇచ్చారు :

### పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్28 : జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, దివంగత పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. హాఫ్ టికెట్‌గాళ్లకు కూడా టికెట్లు ఇచ్చారంటూ ఫైర్ అయ్యారు. ప్రజలకు దండాలు పెట్టేవారికి కాకుండా నాయకులకు దండాలు పెట్టేవారికి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో టికెట్లు ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం ఉన్న ఏకైక స్థానం జూబ్లీహిల్స్ అని.. అలాంటి సీటును నియోజకవర్గంతో సంబంధంలేనివారిక ఇచ్చారణి ఫైరయ్యారు. తనకే టికెట్ ఇస్తానని మాణిక్‌రావ్ థాక్రే కూడా చెప్పారని, తీరా జాబితాలో తన పేరు లేకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. తాను చాలా రోజులుగా ఇంటింటి ప్రచారం చేస్తున్నానని వెల్లడించారు. ఎస్సీ, బీసీ, సెటిలర్స్ ఓట్లు అత్యధికంగా ఉన్న జూబ్లీహిల్స్‌లో కేవలం ఒక కమ్యూనిటీ కోసం టికెట్ ఇవ్వడం దారణమన్నారు. ఒకే ఇంట్లో రెండు టికెట్స్ ఇవ్వమనే వాదన నిజమైతే.. దానికి విరుద్ధంగా ఎంతో మందికి ఇచ్చారని విమర్శించారు. హైదరాబాద్‌లో పీజేఆర్ లాంటి నాయకుడి కుటుంబానికి టికెట్ ఇస్తే తప్పేందని ప్రశ్నించారు. తాను కచ్చితంగా జూబ్లీహిల్స్ నుంచి పోటీచేస్తానని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌లో చిచ్చురేపుతున్న రెండో జాబితా



హైదరాబాద్,అక్టోబర్28 : కాంగ్రెస్ పార్టీలో రెండో జాబితా చిచ్చురేపుతున్నది. ఇన్నాళ్లు పార్టీ కోసం పనిచేసిన తమను కాదని మరొకరికి టికెట్లు కేటాయించడంతో ఆశావహులు తీవ్ర అసంతృప్తితో ఊగిపోతున్నారు. పార్టీ అధినాయకత్వంతో తాడోపేడో తేల్చుకుంటామంటూ ప్రకటిస్తున్నారు. తమ అనుచరులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల లేదా నారాయణపేటల్లో సీటు ఆశించిన ఎర్రశేఖర్.. తనకు పోటీచేసేందుకు అవకాశం కల్పించకపోవడం తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. మరికాసేపట్లో తన అనుచరుగణంతో సమావేశం కానున్నారు. వనపర్తిలో చిన్నారెడ్డికి టికెట్ రావడంతో మేఘారెడ్డి ఆగ్రహంతో ఉన్నారు. దేవరకద్ర టికెట్ ఆశించిన ప్రదీప్‌కుమార్ గౌడ్‌కు భంగపాటు తప్పలేదు. అక్కడ మదన్‌రెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చింది. కామారెడ్డి కాంగ్రెస్‌లో అసంతృప్తి నెలకొన్నది. ఆ పార్టీ సీనియర్ నేత సుభాష్ రెడ్డి టికెట్ ఆశించి భంగపడ్డారు. ఆయనను కాదని మదన్‌మోహన్ రావుకు అధిష్ఠానం సీటు కేటాయించడంతో ఆయన ఆగ్రహంతో ఉన్నారు. ఇన్నాళ్లు నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసినప్పటికీ తనను గుర్తించలేదంటూ ఊగిపోతున్నారు.

## సామాన్యులకు గుదిబండగా నిత్యావసరాలు

### పెరుగుతున్న ఉల్లిగడ్డ ధరలు..ఢిల్లీలో కిలో ఉల్లిగడ్డ ధర రూ. 80



న్యూఢిల్లీ,అక్టోబర్28 : ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటడంతో సాధారణ, మధ్యతరగతి ప్రజలు చుక్కలు చూస్తున్నారు. వాటికి ఉల్లిగడ్డ కూడా తోడవడంతో వంటింట్లో పొయ్యి వెలిగించాలంటే ఆలోచిస్తున్నారు. మొన్నటిదాగా కిలో రూ.20-30 పలికిన కిలో ఉల్లిగడ్డ ధర ఢిల్లీలో ఇప్పుడు ఏకంగా రూ.80కి పలుకుతున్నది. ఈ రోజు ఐదు కిలోలకు రూ.350కి చేరిందని ఘాజీపూర్ కూరగాయల మార్కెట్‌లోని ఓ ఉల్లిగడ్డ వ్యాపారి చెప్పారు. నిన్న అది రూ.300లు ఉందని చెప్పారు. అంతముందు రోజు రూ.200గా ఉండేదని తెలిపారు. వారం రోజులుగా ఉల్లిగడ్డ ధరలు పెరుగుతూ వస్తున్నాయని చెప్పారు. ఉత్పత్తి తక్కువగా ఉండటమే దీనికి కారణమన్నారు. రానున్న రోజుల్లో ఉల్లిగడ్డల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మరో వ్యాపారి చెప్పారు. నవరాత్రి ముందు రూ.50గా ఉన్న కిలో ఉల్లిగడ్డ ధర ఇప్పుడు రూ.70 చేరిందన్నారు. తమకే రూ.70కి పడుతుండటంతో వినియోగదారులకు రూ.80కి అమ్ముతున్నామని చెప్పారు. గతంలో కిలోకు రూ.30 నుంచి 40 మధ్య ఉందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే కిలో రూ.100కు చేరుతుందని తెలిపారు. ఉల్లిగడ్డతోపాటు టమాట ధరలు కూడా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. గతంలో కిలోకు రూ.20గా ఉన్న టమాట.. ప్రస్తుతం రూ.40 నుంచి 45 పలుకుతుందని చెప్పారు. ఇలాగే పెరుగుతూపోతే రూ.70 వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు.

## బిఆర్ఎస్‌ను విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదు

### మంత్రి హరీశ్‌రావు



ఆదిలాబాద్,అక్టోబర్28 : 55 ఏళ్లు పాలించి తెలంగాణకు ఏమి చేయలేని కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ను విమర్శించే స్థాయి లేదని, నాడు కరెంటు ఉంటే వార్త... నేడు తెలంగాణ లో కరెంటు పోతే వార్త అని మంత్రి హరీష్ రావు అన్నారు. ఉట్నూర్‌లో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో కేవలం 3 గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారన్నారు. 3గంటల కరెంటు చాలని రేవంత్ రెడ్డి పేర్కొనడం దుర్మార్గమన్నారు. 24 గంటల కరెంటు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. బీజేపీ వాళ్ళు కరెంటుకు మీటర్లు పెట్టాలని, బిల్లులు వసూలు చేయాలని అంటున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ మాత్రం ఒప్పు కోవడం లేదని.. అందుకే రాష్ట్రంపై కేంద్రం అక్కసు పెంచుకుందన్నారు. బీఆర్ఎస్ పథకాలను కాంగ్రెస్ కాపీ కొట్టిందన్నారు. రైతు బంధు సృష్టికర్త కేసీఆర్ అని.. అలాంటి రైతులను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. ఖానాపూర్‌లో జాన్సన్‌ను గెలిపించాలని హరీష్ రావు కోరారు. జాన్సన్ తమ కుటుంబ సభ్యుడని.. అభివృద్ధి పూచీ తమదని అన్నారు. పోడు పట్టాలు రాని రైతులకు కూడా రైతు బంధు ఇస్తామన్నారు. బీజేపీ వాళ్ళు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని హరీష్ రావు ప్రశ్నించారు.

# కరెంట్ సరఫరా చుట్టూ తిరుగుతున్న రాజకీయం

- రేవంత్ అన్న మాటలను క్యాష్ చేసుకుంటున్న బిఆర్ఎస్
- రైతులకు 24 సరఫరా అసలైన బిఆర్ఎస్ అస్త్రం
- కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలను తెరపైకి తెస్తున్న బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,అక్టోబర్28 : దేశాన్ని దాదాపు 60 ఏండ్లపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ.. ఏనాడుకూడా.. దేశం మొత్తం కాదు.. ఏ రాష్ట్రంలోకూడా 24 గంటల కరెంటు ఇచ్చిన సందర్భం లేదు. ఎక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా.. అక్కడ కరెంటు వ్యవస్థలను కుప్పకూల్చి.. ప్రజలకు విద్యుత్తు కష్టాలు, బాధలను రుచి చూపించిగానీ వదలని ఏలినాటి శని కాంగ్రెస్ పార్టీ. కేవలం విద్యుత్తుపైనే ఆధారపడిన రైతాంగానికి చుక్కలు చూపించి.. పంటలను ఎండబెట్టి.. రైతులను అప్పుల పాల్జేసి.. వారు బలవన్మరణానికి గురైతేగానీ.. అధికారంలో ఉండే కాంగ్రెస్ పార్టీ నేతల మనస్సులు చల్లారవు. ఇచ్చే రెండు, 3 గంటల విద్యుత్తు అయినా.. రాత్రనక పగలనకా ఇచ్చి రైతుల ప్రాణాలను విషపురుగులు, పాములు, తేలు కాట్లకు బలి ఇచ్చేలా పరిస్థితులను సృష్టించేదే కాంగ్రెస్ పార్టీ. ఇందుకు ఉదాహరణలు కోకొల్లలు. పైగా విద్యుత్తుపై కాంగ్రెస్ నాయకులకు ఎవరికీ సరైన అవగాహన లేదు. ఎవరికి ఎన్ని గంటలు అవసరం.. దానిని ఎలా ఉత్పత్తి చేయాలి.. ఎలా సరఫరా చేయాలి.. వ్యవస్థలను ఎలా బలోపేతం చేయాలనే ఆలోచనలే వారికి రావు. సమైక్య రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చినప్పుడు ఏడుగంటల పాటు విద్యుత్తును వ్యవసాయానికి అందిస్తామని నమ్మకంగా చెప్పారు. కానీ అప్పటి కాంగ్రెస్ 10 సంవత్సరాల పరిపాలనలో.. ఏనాడుకూడా 7 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్తును అందించిందీ లేదు. ఐదు గంటలు విద్యుత్తు ఇస్తే అదే మహా ప్రసాదం అనే పరిస్థితి నెలకొంది. ఆ ఐదు గంటలుకూడా మూణ్నాలుగు విడతలుగా.. అదికూడా అర్ధరాత్రి ఇచ్చే సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్ పార్టే. కరెంటు సరిగ్గా ఇవ్వక.. ఇచ్చినా లోవోల్టేజీతో మోటర్లు కాలిపోయేవి..ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేవి. విద్యుత్తు శాఖ దగ్గర సరిపోయినంత సిబ్బందికానీ.. ట్రాన్స్‌ఫార్మర్లుగానీ ఉండేవి కాదు. దీనితో రైతులే చందాలేసుకుని వాహనాల్లో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకుని.. ఎమ్మెల్యేతోగానీ, మంత్రితోగానీ సిఫార్సు చేయించి.. ఆమ్యామ్యాలిస్తేనే ట్రాన్స్‌ఫార్మర్ మూణ్నాలుగు రోజుల తరువాత తిరిగి వచ్చేది. ఈలోపు పంటలన్నీ ఎండిపోయేవి. ఇక రాత్రిపూట వచ్చే విడతల కరెంటు కోసం.. రైతులు పొలాల దగ్గర, చేలల్ల నిద్రించేవారు. దీనితో పాములు, తేళ్లు, విషపురుగుల కాట్లకు గురై చనిపోయిన రైతులు వందల సంఖ్యలో ఉన్నారు. విద్యుత్తు శాఖ అధికారుల దిగ్బంధనం, సబ్ స్టేషన్ల ముట్టడి, ప్రజాప్రతినిధుల అడ్డగింపు, నిలదీతలు.. పోలీసు కేసులు, స్టేషన్లలో రైతన్నల అరెస్టులు షరా మామూలుగానే ఉండేవి. విద్యుత్తు కోతలతో ఎండిపోయిన పంటలను అసెంబ్లీలో ప్రదర్శించడం ఆనవాయితీగా మార్చింది కాంగ్రెస్ పార్టీయే. మొన్నటికి మొన్న మన పక్క రాష్ట్రమైన కర్ణాటకలో ఎన్నికలు జరిగితే ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొదట్లో ఏడు గంటలన్నారు. కానీ ఆఖరికి ఐదు గంటలు కచ్చితంగా.. నిరంతరాయంగా ఇస్తామంటూ సీఎంతోపాటు విద్యుత్ శాఖ మంత్రి కేజే జార్జ్ ప్రకటన చేశారు. షరా మామూలుగానే కాంగ్రెస్ పార్టీ నరనరాన జీర్ణించుకున్న.. కరెంట్‌ను కటకట చేయడంలో సఫలం అయ్యింది అక్కడి ప్రభుత్వం. ఇప్పుడు కర్ణాటకలో ఎక్కడ చూసినా.. రైతాంగం ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నాలు చేస్తున్నారు. విద్యుత్తు శాఖ అధికారులను నిలదీస్తున్నారు.. నిర్బంధిస్తున్నారు. సబ్ స్టేషన్లను దిగ్బంధిస్తున్నారు. కనీసం ఐదు గంటలుకూడా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు ఎన్నుకున్నాంరా భగవంతుడా అంటూ.. తమను తామే నిందించుకుంటున్నారు. ఇక మన రేవంత్‌రెడ్డి.. కాదు కాదు.. రేటెంత రెడ్డి అన్న మాటలు చూస్తే.. అసలు వీళ్లకు కరెంటుపై అవగాహన ఉందా.. వ్యవసాయం గురించి తెలుసా.. అనే అనుమానాలు రాకమానవు. రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగా మూడు గంటల విద్యుత్తు ఇస్తే.. మళ్ళీ మనం



ఎక్కడికి పోతామనేది ప్రజలు గుర్తించుకోవాలి. ఏడు గంటలని చెప్పి.. ఐదు గంటలుకూడా సరిగ్గా ఇవ్వలేని కాంగ్రెస్ పాలనను చవిచూసి.. చావుతప్పి కన్నులొట్టపోయిన తెలంగాణ రైతాంగం.. ఇప్పుడు మూడు గంటలు చాలంటున్న కాంగ్రెస్ నేతలను గెలిపిస్తే.. ఎలాంటి ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్టో అర్థం చేసుకోవాలి. పాముకు పాలు పోసి పెంచితే.. కాటు వేయక మానుతుందా.. తప్పకుండా కాటు వేస్తుంది. అలాగే మూడు గంటల విద్యుత్తు మాత్రమే అందిస్తే.. ఇప్పుడిప్పుడే దిద్దుకుంటున్న తెలంగాణ సమాజంలో.. నిప్పులు పోసినట్టే. మళ్ళీ కరెంటు కోతలు తప్పవు. పంటలు ఎండిపోవటం ఖాయం. మోటర్లు కాలడం.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలడం చూడాల్సిందే. విద్యుత్తు కోతలు, పరిశ్రమలకు వాతలు.. గృహ, వినియోగదారులు నిద్రలేని రాత్రులు.. వాణిజ్య వినియోగదారులు ఈగలు తోలుకుంటూ బతకాల్సిన దుస్థితి రాకమానదు. ఒక రైతుకు కనీసం ఎంత విద్యుత్తు అవసరం అనేదే సరిగ్గా తెలియని నేతలకు పాలనా పగ్గాలు అప్పగిస్తే.. రాష్ట్రం మొత్తం విద్యుత్తు అవసరాలను ఎలా తీర్చుతారు? తెలంగాణ రైతాంగం ముందుగానే గ్రహించి జాగ్రత్త పడాలి. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఆగం కావడం ఖాయమనేది ఆలోచించి.. రైతాంగం ఆగం కాకుండా.. ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక మూడు గంటల కరెంటు కావాలా.. 24 గంటల నిరంతరాయ పూర్తి ఉచిత విద్యుత్తు కావాలా అనేది రైతాంగమే నిర్ణయించుకోవాలి.

# ప్రగతి సిరుల పాలకుర్తి

### ఎర్రబెల్లి హయాంలోనే అభివృద్ధిపథంలో పరుగులు

పాలకుర్తి,అక్టోబర్28 : ప్రకృతి రమణీయతతో సిరులు కురిపించే పాడిపంటలకు నెలవు పాలకుర్తి. ఘనమైన త్రిలింగ, తెలంగాణ సారస్వత, చారిత్రక వారసత్వానికి ప్రతీక. సీఎం కేసీఆర్ ప్రగతి పాలనలో జనం మెచ్చిన నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు సారథ్యంలో ప్రగతికి కేరాఫ్‌గా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్నది. 1994లో అప్పటి వర్ధన్నపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఎర్రబెల్లి దయాకర్ రావు 2009లో పాలకుర్తిలో పాగావేశారు. వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. సంక్షేమంతోపాటు ప్రగతి ఫలాలనూ ప్రజలకు చేరువ చేస్తూ.. నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ కంచుకోటగా మలిచారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పాలకుర్తి ? బమ్మెర ? వల్మిడి కారిడార్‌గా అభివృద్ధి చేస్తున్నారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు కొడకండ్లలో మినీ టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లకు రూ. 163 కోట్లు మంజూరు చేశారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు 33 వేల 29 ఎకరాలు మాత్రమే సాగునీటి సౌకర్యం ఉండగా, నేడు 77 వేల 67 ఎకరాలకు పెంచారు. మిషన్ కాకతీయ ద్వారా 331 చెరువులను అభివృద్ధి చేశారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ పరిధిలో 79.59 కిలోమీటర్ల మేర కాల్వల నిర్మాణం చేపట్టారు. యశ్వంతాపూర్, దేవరుప్పుల, పాలేరు, ఆకేరు వాగులపై 27 చెక్ డ్యాంలను నిర్మించారు. దీంతో భూగర్భజలాలు పెరిగాయి. రైతుబీమా పథకంలో 1,027 కుటుంబాలకు సాయం అందించారు. ఆరు మండలాల్లో రైతు వేదికలను నిర్మించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద 9,162 మంది లబ్ధిదారులకు రూ.87.1 కోట్లు అందజేశారు.



మిషన్ భగీరథ ద్వారా నియోజకవర్గంలోని 442 ఆవాసాలకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. 104 ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించారు. 4,561 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి పేదలకు అందజేశారు. 56 నూతన గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించారు. 10 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇస్తున్నారు. వేలాది మందికి కేసీఆర్ కిట్లు అందజేశారు. ఆరు మండలాల్లోని 177 గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు నిర్మించారు. తొర్రూరు, దేవరుప్పుల, కొడకండ్ల శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. సెంట్రల్ లైటింగ్, డివైడర్ల విస్తరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, మార్కెట్లు, పార్కులు ఏర్పాటు చేశారు. 352.41 కి.మీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తిచేశారు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు, మెటల్‌రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. 181 కి.మీ డబుల్ రోడ్లు, రూ.143 కోట్ల 24 లక్షలతో బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. తండాలకు రూ.8 కోట్ల 65 లక్షల వ్యయంతో బీటీ రోడ్లు నిర్మించారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ద్రోహుల చేతిలోకి వెళ్ళింది

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సంక్షేమం కొనసాగుతుంది. ' అని మంత్రి హరీష్ రావు అన్నారు. పెన్షన్ పెంచిన తర్వాత ప్రతి వృద్ధురాలి వద్ద డబ్బులు జమ ఉంటున్నాయని, ఆయన పేర్కొ న్నారు. రాబోయే కాలంలో కెసిఆర్ ఐదు వేల పెన్షన్ పెంచి అంద జేసెందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందుతుందని, దేశానికి ప్రతి సంవత్సరం పదివేల మం ది డాక్టర్లను అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు. గతంలో కేవలం తెలంగాణలో కోటి క్వింటాళ్లు మాత్రమే వరి ధా న్యం పండించే వారని, కేసీఆర్ సాగు రంగానికి పెద్దపీట వేయడం వల్ల నేడు మూడు కోట్ల క్వింటాళ్ల వరి ధాన్యం సాగవుతోందని ఆయన పేర్కొ న్నారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ పార్టీని ఇక ప్రజలు ఏమాత్రం నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమానికి మరో అడుగు ముందుకు వేసి కేసిఆర్ భరోసా పేరుతో మరో కొత్త పథకం ప్రారంభించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు బిఆర్ఎస్ ప్రభు త్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాల పథకాలు కాఫీ కొట్టి మేనిఫెస్టోను రూపొందించి ప్రజ లకు పంచుతున్నారని, ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి వచ్చి న వెంటనే ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రస్తుతం అందజేస్తున్న ఐదు లక్షల వైద్య సేవలను 15 లక్షలకు పెంచి అన్ని రకాల కార్పొరేట్ వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని, ప్రస్తుతం రైతుల కు అందజేస్తున్న రూ 5 లక్షల రైతు భీమా పథకం ను రాష్ట్రం లోని పేదలందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ముస్లిం మై నారిటీలకు పెద్దపీట వేస్తోందని, గతంలో కేవలం 50 కోట్ల బడ్జెట్ ఉన్న తెలంగాణలో ప్రస్తుతం 2250 కోట్ల బడ్జెట్ రూపొందిం చి మైనార్టీల అభివృద్ధి సంక్షే మానికి వెచ్చించడం జరుగు తుందని ఆయన పేర్కొ న్నారు. బిఆర్ఎస్ పార్టీకి దేనికి కూడా బీ టీం కాదని, కాంగ్రెస్, బిజెపి లు ఒకటేనని, నేతలు ఇందులో నుండి అందులోకి వెళ్తూ రాక పోకలు సాగిస్తూ సీట్లు పంచు కుంటు న్నారని, ఈ రెండు పార్టీ లు కలిసి తెలంగాణలో బిఆర్ ఎస్ పార్టీ ని అధికారంలోకి రాకుండా అడ్డుకునే కుట్రలు చేస్తున్నాయని ఆయన పేర్కొ న్నారు. రాష్ట్రం ను ఢిల్లీలో తాకట్టు పెట్టే నాయకు ల చేతిలో పెట్ట వద్దని, వారిని ఏమాత్రం ఆదరించవద్దని, స్వయంపాలన, మన రాష్ట్రం, మన పాలన దిశ గా ప్రతి తెలంగాణ వాది ముందుకు కదలాలన్నారు.

## వచ్చే ఎన్నికలల్లో బిజెపి, కాంగ్రెస్ కనుమరుగు

### సంక్షేమాన్ని అడ్డుకోవాలని చూస్తే మీరే అంతమవుతారు : మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్,అక్టోబర్28 : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు కనుమరుగవడం ఖాయమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. రైదుబంధు నిలిపివేయాలని, సంక్షేమ పథకాలు ఆపాలంటూ ఎన్నికల సంఘానికి కాంగ్రెస లేఖ రాయడంపై అన్నదాతలు, ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని విమర్శించారు. గిరిజనులను అవమానించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే శంకర్ నాయక్‌తో కలిసి మంత్రి సత్యవతి మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో గిరిజనుల ఆత్మగౌరవం పెరిగిందన్నారు. రూ.వెయ్యి ఇచ్చి గుడుంబా పోస్తే ఓట్లేసేవారు గిరిజనులనే అహంకారపూరిత మాటలు కాంగ్రెస్ నాయకులవని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గిరిజనులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అంటే నయవంచన అని, బీఆర్ఎస్ అంటే ఒక నమ్మకమన్నారు. ఆ పార్టీని నమ్మితే మోసపోతామన్నారు. రైతులు, పింఛన్‌దారులకు కేసీఆర్ భరోసా అని, అందుకే బీఆర్ఎస్ పథకాలను కాంగ్రెస్ కాపీకొడుతున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ అద్భుతమైన మేనిఫెస్టోతో ప్రజల్లోకి వెళుతున్నదని చెప్పారు. రైతు బంధు సృష్టికర్త సీఎం కేసీఆర్ అని, వచ్చేసారి 16 వేలు ఇస్తామన్నారు. గత ప్రభుత్వాలు రైతుల నుంచి డబ్బులు



వసూలు చేస్తే, సీఎం కేసీఆర్ రైతులకు డబ్బులు ఇస్తున్నారని చెప్పారు. తెల్ల రేషన్‌కార్డులు ఉన్న వారికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తామన్నారు. రైతు బీమా లాగానే, కోటి కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందిస్తామని, బీఆర్ఎస్ గెలిచాక ఆసరా పింఛన్లను రూ.5 వేలు చేస్తామని తెలిపారు. ఆరోగ్య శ్రీ ద్వారా 15 లక్షల చికిత్స ఉచితంగా అందిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్‌ను 11 సార్లు గెలిపిస్తే వ్యవసాయాన్ని దండుగ చేశారని, 11 సార్లు రైతుబంధు ఇచ్చి సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా చేశారన్నారు.

## సిఎం కెసిఆర్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే నవ్వుస్తోంది : పొంగులేటి

### డబ్బు, అహంకారం, అధికార మదం బిఆర్ఎస్‌కు ఉంది

ఖమ్మం జిల్లా,అక్టోబర్28 : కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఖమ్మం, సంజీవరెడ్డి భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉందని, సీఎం నిన్నటి సభలో ఆయన పక్కన కూర్చుంది ఎవరు? ఆయన ఏ పార్టీ ఎమ్మెల్యే అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక అర్హత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు లేదన్నారు. "డబ్బు అహంకారంతో అధికార మదంతో విర్రవీగే కేసీఆర్ మీరా ప్రజా స్వామ్యం గురించి మాట్లాడేది.. కేసీఆర్‌కు ఛాలెంజ్ చేస్తున్న.. తడిబట్టలతో ఏ గుడికి వస్తారో రండి.. నాకు



ఏ పైరవీలు చేశారు... ఏ కాంట్రాక్టులు ఇచ్చారో చెప్పండి.. నేను కూడా తడి బట్టలతో అదే గుడికి వస్తా"నని పొంగులేటి సవాల్ చేశారు. పాలేరులో దళిత బంధు గురించి మాట్లాడుతున్నారని, హుజూరాబాద్‌లో గెలవటం కోసం ప్రకటించారని, అక్కడ ఏం జరిగిందో ప్రజలు చూశారన్నారు. ఓట్లు వేయకపోతే రెస్టు తీసుకుంటామని సీఎం అంటున్నారని.. ఇప్పుడు మటుకు చేసేది ఏముంది? కేవలం సోల్లు కబుర్లు చెబుతూ జనాన్ని మోసం చేయటమే కదా అని సెటైర్లు వేశారు. అక్రమంగా సంపాదించిన డబ్బు నోట్ల కట్టలతో వస్తున్నానని సీఎం కేసీఆర్ అంటున్నారని, తాను కష్టపడి సంపాదించిన డబ్బు అని అధికారికంగా చెప్పగలనని పొంగులేటి అన్నారు. మరి ముఖ్యమంత్రి ఏ వ్యాపారం చేశారని, లక్షల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రం తెలంగాణను దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. ఇంత నీచమైన రాజకీయ నాయకుడిని ఎక్కడ చూడలేదన్నారు. మేడిగడ్డ పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు. మేడిగడ్డ కేసీఆర్ ఏటిఎంగా మారిందని ప్రధాని మోదీతో సహా అందరూ చెప్పారన్నారు. సీఎం కేసీఆర్ పతనానికి మేడిగడ్డ చివరి మెట్టని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# గాడిదపై వచ్చి నామినేషన్ వేసిన అభ్యర్థి

మధ్యప్రదేశ్,అక్టోబర్28 : 5 రాష్ట్రాల ఎన్నికలకు కొన్ని రోజులే సమయం ఉంది. వచ్చే నెలలో తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, మిజోరాం రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. 2024 లోకసభ ఎన్నికల ముందు వస్తున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో అందరి దృష్టి వీటిపై కేంద్రీకృతమయ్యాయి. ఇదిలా ఉంటే ప్రజల్ని ఆకట్టుకునేందుకు, వార్తల్లో ఉండేందుకు కొంతమంది అభ్యర్థులు వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనామినేషన్ల దాఖలుకు మరికొన్ని రోజులే మిగి ఉంటటంతో అభ్యర్థుల హడావుడి ప్రారంభమైరేంది. అయితే కొందరు అభ్యర్థులు మాత్రం నామినేషన్ సెంటర్లకు చేరుకోవడానికి కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. మధ్యప్రదేశ్ బుర్హాన్ పూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న ప్రియాంక్ ఠాకూర్ నామినేషన్ సమర్పించేందుకు 'గాడిద'పై ఎన్నికల కార్యాలయానికి వెళ్లారు. అన్ని రాజకీయ పార్టీలు ఆశ్రిత పక్షపాతానికి గురవుతున్నాయి, ప్రజలను గాడిదలుగా మారుస్తున్నారని సింబాలిక్ గా చెప్పేందుకు ఇలా నామినేషన్ వేశానని చెప్పారు. ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సురేంద్ర సింగ్ షేరా భయ్యా ఎద్దుల బండిపై వచ్చి నామినేషన్ వేశారు. సాన్వేర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రీన బోరాసి సాన్వేర్ ట్రాక్టర్ పై వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. నరేలా అసెంబ్లీకి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి విశ్వాస్ సారంగ్ స్కూటర్ పై వచ్చి నామినేషన్ వేశారు. మధ్యప్రదేశ్‌లో నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అక్టోబర్ 30, పరిశీలన అక్టోబర్ 31న జరుగుతుంది. అభ్యర్థిత్వ ఉపసంహరణకు నవంబర్ 2 చివరి తేదీ. 230 మంది సభ్యులున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీకి నవంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి.

# అధిష్ఠానానికి కట్టుబడి నా వంతుగా గెలిపిస్తా..

## ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



హైదరాబాద్,అక్టోబర్28 : గతంలో తెలంగాణ సాధన కోసం అధికార పార్టీని వదిలి ఇంటింటికి తిరిగి 33 ఓట్ల మెజారిటీతో గెలిచానని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. ప్రతీ రోజు కేసీఆర్ పిలుపుతో ప్రజలల్లోకి వెళ్లాను, పల్లె నిద్రలు చేస్తూ ప్రజలతో గడిపానని ఆయన తెలిపారు. 2004కు ముందు కడియం శ్రీహరి జిల్లా మంత్రిగా ఉండి అభివృద్ధి చేయడం వాస్తవమన్నారు. నియోజకవర్గంలో రిజర్వాయర్లు, చెక్‌డ్యాములకు నిధులు ఇచ్చిన ఘనత మంత్రి హరీష్ రావుదని రాజయ్య వెల్లడించారు. నియోజకవర్గం విద్యారంగంలో ఎడ్యుకేషన్ హబ్‌గా తయారయ్యిందని ఆయన వ్యాఖ్యానించారు. మహిళా డిగ్రీ కళాశాల మంజూరు చేయుంచుకున్నామని, నియోజకవర్గం ఇండస్ట్రియల్ కారిడార్‌గా తయారయ్యిందన్నారు. 100 పడకల ఆసుపత్రిని సాధించుకున్నామని తెలిపారు. ఇప్పుడు నియోజకవర్గం నిండు కుండలా అయ్యిందన్నారు. అధిష్టానానికి కట్టుబడి తన వంతుగా గెలిపిస్తానన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ అవసరమున్నా అక్కడికి వచ్చి ప్రచారం చేస్తానని ఆయన చెప్పారు. 2004 లో గుండె విజయరామారావును గెలిపించానన్నారు. ఉప ముఖ్యమంత్రి పోయినా కూడా పసునూరి దయాకర్‌ను గెలిపించానన్నారు. తన ఒంట్లో ఊపిరి ఉన్నంత వరకు తన సేవలను నియోజకవర్గానికి కేటాయిస్తానన్నారు ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య..

# పెరుగుతున్న నిరుద్యోగుల ఆత్మహత్యలు

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 28 : దేశంలో ప్రతి యేటా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం 2019లో దేశవ్యాప్తంగా 1,39,123 మంది ఆత్మహత్యలు చేసుకోగా, వీటిలో 14,019 మంది నిరుద్యోగులే. 2018లో 1,34,516 మంది ఆత్మహత్య చేసుకోగా, వీరిలో 12,936 (9.6 శాతం) నిరుద్యోగులు. 2017లో 1,29,788 మంది ఆత్మహత్య చేసుకోగా, అందులో 12,241 (9.4 శాతం) మంది నిరుద్యోగులు. 2016లో 1,31,008 మంది ఆత్మహత్యలు రికార్డ్ కాగా, అందులో 11,173 మంది (8.5 శాతం) నిరుద్యోగులు. 2015లో ఆత్మహత్య చేసుకున్న వారిలో నిరుద్యోగుల శాతం 8.2 కాగా, 2014లో 7.5 శాతముంది. కాగా, 2021లో రైతుల ఆత్మహత్యల సంఖ్య 10,881 ఉంటే...ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల సంఖ్య 13,089 ఉందని పార్లమెంట్ స్థాయి సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి రాజకీయ పార్టీలు సరైన పరిష్కార మార్గాలు చూపలేకపోతు న్నాయి. ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి..ఆ తర్వాత పట్టించుకోవడం మానేస్తున్నాయి. పోటీ పరీక్షల్లో విఫలమైన వారికి ప్రభుత్వాలు ప్రత్యేక కౌన్సెలింగ్ సెంటర్లు అందుబాటులో ఉంచితే మంచిది. ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. ప్రయివేటు రంగంలో నూ కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలి.

# పశ్చిమ బెంగాల్ మంత్రి జ్యోతిప్రియో మల్లిక్ అరెస్టు

కోల్‌కతా, అక్టోబర్ 28 : రేషన్ సరుకుల కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో పశ్చిమ బెం గాల్ అటవీ మంత్రి, టీఎంసీ నేత జ్యోతిప్రియో మల్లిక్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరె క్టరేట్(ఈడీ) అధికారులు అరెస్టు చేశారు. దాదాపు 18 గంటలపాటు ప్రశ్నించిన అనంతరం శుక్రవా రం తెల్లవారుజామున అదుపులోకి తీసు కున్నట్లు అధికారులు వెల్లడించారు. మల్లిక్‌ను వైద్య పరీక్ష ల కోసం ఆసుపత్రికి తరలించారు. మల్లిక్‌ను కోర్టులో ప్రవేశపెట్టి, తదుపరి విచారణ కోసం కస్టడీ కోరుతామని చెప్పారు. 18 గంటలపాటు ప్రశ్నించినా నోరువిప్పలేదని, విచారణకు సహకరించలేద ని అన్నారు. కాగా, మంత్రి మల్లిక్‌ను అధికారులు కోర్టులో ప్రవేశపెట్టిన సమయంలో ఆయన హఠా త్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలినట్లు తెలిసింది. ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. న్యాయస్థానం ఆయనను 10 రోజులపాటు ఈడీ కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# గాజా నరమేథంపై ట్విటర్‌లో ప్రియాంక ఆవేదన



న్యూఢిల్లీ, అక్టోబర్ 28 : పాలస్తీనాలోని గాజాలో కొనసాగుతున్న రక్తపాతం, తీవ్ర హింసా త్మక ఘటనలపై కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఉల్లంఘనకు గు రికాని అంతర్జాతీయ చట్టం కానీ, నిబంధన కానీ ఒక్కటీ లేదన్న విషయం ప్రస్తుతం అక్కడ జరుగు తున్న పరిణామాలను బట్టి తేటతెల్లమ వుతోందన్నారు. 'ఎందరు చిన్నారులు ప్రాణ త్యాగం చేయాలి? ఇంకెందరు మరణించాలి? మానవత్వం అనేది ఉందా? మానవత్వం మేల్కొనేది ఇంకెప్పుడు?అని ఆమె 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. గాజాలో మూడు వేల మంది అమాయక చిన్నారులు సహా మొత్తం ఏడు వేల మందికిపై ప్రాణాలు కోల్పోయినప్పటికీ రక్తపాతం, హింసకు ఫుల్‌స్టాప్ పడకపోవ డంపై ప్రియాంకా గాంధీ తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు.

# కేంద్రం చేతిలో ఏపి ప్రభుత్వం కీలు బొమ్మ

## సీపీఎం ఏపీ కార్యదర్శి శ్రీనివాసరావు

ఢిల్లీ, అక్టోబర్28 : ఏపీ ప్రభుత్వం కేంద్రం చేతిలో కీలుబొమ్మలా తయారయ్యిందని సీపీఎం ఏపీ కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. శనివారం నాడు సీపీఎం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..."అక్టోబర్ 30 తేదీ నుంచి ఏపీలో సీపీఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్రలో సీపీఎం రాజకీయ విధానాన్ని ప్రజలకు చెప్పడం, ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అంశాలను ప్రజలకు చెప్పే కార్యాచరణతో ప్రజా రక్షణ భేరి కార్యచరణ ఉంటుంది. కర్నూలు జిల్లా ఆదోని, శ్రీకాకుళం జిల్లా ముందస, పార్వతిపురం జిల్లా సీతం పేట నుంచి విజయవాడ వరకు బస్సు జాతాలు జరగనున్నాయి. నవంబర్ 15 తేదీ విజయవాడలో ప్రజా రక్షణ భేరి సభ నిర్వహిస్తాం. విజయవాడ సభకు సీతారాం ఏచూరి, రాఘవులు హాజరుకానున్నారు. వామపక్ష పార్టీలతో కలిసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం. 10 సంవత్సరాల్లో కేంద్రం ఏపీకి సంబంధించిన ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదు. ప్రత్యేక హామీలు, విశాఖ, కడప ఉక్కు పరిశ్రమల అంశాలను కేంద్రం పట్టించుకోలేదు. ఏపీకి కేంద్రం తీరని అన్యాయం చేస్తుంది. కేంద్రం అన్యాయం చేస్తుంటే రాష్ట్రంలో రాజకీయపార్టీలు మాట్లాడకపోవడం దురదృష్టకరం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎందుకు ఎన్డీఏలో ఉన్నాడో చెప్పాలి. ఏపీకి ఏం చేసింది అని ఇంకా ఎన్డీఏలో పవన్ కళ్యాణ్ ఉంటున్నారు. బీజేపీ ఎన్డీఏను ఎందుకు పవన్ కళ్యాణ్ మోస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయని బీజేపీతో ఎందుకు చేతులు కలుపుతున్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపడతారా బీజేపీ ముందు మోకరిల్లుతారా తేల్చుకోవాలి. అవినీతిని నిర్మూలించాలన్న ఆలోచన చిత్తశుద్ధి కేంద్రానికి లేదు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండించాం. కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ విషయంలో నాటకం ఆడుతుంది. బీజేపీ వల్ల ప్రజాస్వామ్య హక్కులు హరించబడుతున్నాయి. బీజేపీని ఆదర్శంగా తీసుకుని వైసీపీ హక్కులను హరిస్తుంది. వైసీపీ సామాజిక న్యాయం పాటించడం లేదు. ఏపీలో దళితులపై దాడులు జరుగుతున్నాయి. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు" అని వి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్లాన్ ప్రకారమే ఇరికించిన పాకిస్తాన్, ఖతార్.?

## 8 మంది భారత మాజీ నేవీ అధికారులకు ఉరిశిక్షపై అనుమానాలు

న్యూఢిల్లీ,అక్టోబర్28 : ఖతార్ దేశంలో 8 మంది భారతీయ మాజీ నేవీ అధికారులకు అక్కడి కోర్టు ఉరిశిక్ష విధించింది. గతేడాది ఆగస్టులో వీరిని అరెస్ట్ చేసి, ఎలాంటి వివరాలు వెల్లడించకుండా ఉరిశిక్ష విధించడంపై భారత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఖతార్ లోని సాయుధ బలగాలకు శిక్షణ, ఇతర సహాయ సహకారాలు అందించే దహ్రా గ్లోబల్ టెక్నాలజీస్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ లో పనిచేస్తున్నారు. అయితే ఈ కేసులో ఈ సంస్థ యజమానిని అరెస్ట్ చేసిందా, కొన్ని రోజులకే క్షమాభిక్షపై వదిలేసింది. కానీ 8 మంది భారతీయులకు మాత్రం శిక్ష విధించడం అనుమానాలకు తావిస్తోంది. ఇజ్రాయిల్ తరుపున ఖతార్ దేశంలో భారతీయులు గూఢచర్యం చేయాల్సిన అవసరం ఏముంటుందనే అంతర్జాతీయ సంబంధాల నిపుణులు చెబుతున్నారు. ఖతార్ లో పాలన, పోలీస్, కోర్టులు అన్నీ కూడా రాచకుటుంబం ఆధీనంలోనే ఉండటం వల్ల సాక్ష్యాలకు విలువ లేకుండా పోయిందనే వాదనలు ఉన్నాయి. భారత నావీ మాజీ అధికారులను కుట్ర ప్రకారమే పాకిస్తాన్-ఖతార్ కలిసి ఇరికించినట్లు తెలుస్తోంది. పాక్ ఆర్మీ, ఐఎస్ఐ కావాలనే ఫేక్ సమాచారాన్ని సృష్టించి వీరిని ఈ కేసులో ఇరికించిందని అనుమానిస్తున్నారు. గత ఏడాది పాక్ ఆర్మీ అధికారులు, ఖతార్ లోని ఉన్నతాధికారులతో పలుమార్లు సమావేశం నిర్వహించారు. ఇందులో ఒకరు తీర్పును ప్రకటించడానికి కొద్ది రోజుల ముందే వచ్చారు. దీంతో ఈ అంశంలో పాక్ ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది.అక్టోబర్ 12న ఇస్లామాబాద్ లో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ అసిమ్ మునీర్ ఖతార్ సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ సేలం బిన్ హమద్ అల్ నబిత్ ని కలిశారు. రక్షణ సంబంధాలు పటిష్ఠం చేసుకోవడంపై చర్చించినట్లు చెబుతున్నప్పటికీ, భారతీయులపై కుట్ర చేసేందుకే సమావేశమయ్యారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఓ జలంతర్గామి కార్యక్రమంపై ఇజ్రాయిల్ తరుపున గూఢచర్యం చేశారనే ఆరోపణలు వచ్చినప్పటికీ.. వారికి వ్యతిరేకంగా ఎటువంటి ఖచ్చితమైన సాక్ష్యం సమర్పించబడలేదు. ఇతర అరబ్, ముస్లిం దేశాలతో పోలిస్తే పాకిస్తాన్ ప్రభావం ఖతార్ పై ఎక్కువ. చాలా విషయాలపై పాక్ తో పాటు ఖతార్ భారత్ ను వ్యతిరేకిస్తుంటాయి. మరోవైపు సౌదీ అరేబియా, యూఏఈ లాంటి అగ్రగామి గల్ఫ్ కంట్రీలతో భారత్ స్నేహ సంబంధాలు బలపడటం ఈ రెండు దేశాలకు పెద్దగా నచ్చడం లేదు. ఖతార్ ఆ ప్రాంతంలో సౌదీని కాదని నాయకత్వం చేపట్టాలని ఉవ్విళ్లూరుతోంది. తాలిబాన్, తాజాగా హమాస్ వంటి సమస్యల్లో ఖతార్ కీలక పాత్ర పోషించింది. ఇలా పెద్దన్న కావాలనే ఆలోచనలో ఉంది. పాక్ తో పోలిస్తే ఖతార్ కాశ్మీర్ అంశాన్ని పలు వేదికలపై చర్చించింది.

ఇక ఖతార్ సాయుధ బలగాల్లో రిటైర్డ్ అయిన పాకిస్తాన్ సైనికులే ఉంటున్నారు. దీంతో ఆ దేశంపై పాకిస్తాన్ ప్రభావం ఉంది. ఇటీవల కాలంలో ఖతార్ ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచ కప్ నిర్వహించింది. ఈ ఈవెంట్ కి రక్షణ బాధ్యతలను పాక్ ఆర్మీనే చూసింది. ఈ వేడకలకు ముందు భారత్ ఉగ్రవాదిగా గుర్తించిన జకీర్ నాయక్ కి ఖతార్ ప్రభుత్వం గ్రాండ్ వెల్కమ్ చెప్పింది. ఖతార్ సీఎన్‌జీ ప్రొడక్షన్‌ని పెద్ద ఎత్తున చేస్తోంది. అయితే భారత్ ఖతార్ నుంచి 7-8 ఏళ్లకు సీఎన్‌జీ కొనుగోలుకు చేసేందుకు ఒప్పందం చేసుకుంది, అయతే ఖతార్ మాత్రం 20 ఏళ్ల వరకు ఒప్పందం చేసుకోవాలని భారత్ ని కోరుతుంది. అయితే భారత్ ఒక ఖతార్ నుంచే కాకుండా ఆఫ్రికా దేశం మొజాంబిక్ దేశాలు, ఇతర ఆఫ్రికా దేశాల నుంచి ఒప్పందం చేసుకుంది. అయితే ఇలా భారతీయులకు శిక్ష విధించి, భారత్ పై ఒత్తిడి తేవాలని ప్రయత్నిస్తుందనే వాదన కూడా వినిపిస్తోంది.

# నియోజకవర్గంలో 6 వేల ఇండ్లు మంజూరు చేయిస్తా

## బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



హైదరాబాద్,అక్టోబర్28 : తనకు బీఫాం ఇచ్చి ఆశీర్వదించి సీఎం పంపించారని బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. తన రాజ కీయ జీవితం నియోజకవర్గానికి కేటాయించానని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామ గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌ను గ్రామాలలో నిలదీయాలన్నారు. మంత్రి హరీష్ రావును కేసీఆర్‌కు రామబాణం అని అభివర్ణించారు. కేసీఆర్ బ్రహ్మాండమైన మేనిఫెస్టోను విడుదల చేశారని .. కేసీఆర్ నాయకత్వాన్ని కాపాడుకుని మద్దతు తెలుపాలని ప్రజలకు సూచించారు. తనకు భేషజాలు లేవన్న కడియం శ్రీహరి.. రాజయ్య సహాయంతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాజయ్య ఏమి మనసులో పెట్టుకోకు అని కోరుతున్నానని.. భవిష్యత్‌లో ఆయనకు మంచి పదవి వస్తుందని ఆశిస్తున్నానని కడియం పేర్కొన్నారు. మనిద్దరం జోడెద్దుల లాగా పని చేద్దామని ఆయన రాజయ్యతో అన్నారు. తాను అవినీతి చేయనని, భూ కబ్జాలు చేయనని, పోలీస్ స్టేషన్‌లలో కేసులు పెట్టివ్వను అని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో 6 వేల ఇండ్లు మంజూరు చేయిస్తానని కడియం వెల్లడించారు. 2100 దళిత బంధు యూనిట్లు వస్తాయన్నారు. తాను రాజయ్య, పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి దళిత బంధు, ఇండ్లు మంజూరు గురించి చర్చిస్తానని హామీ ఇచ్చారు.

# 50 ఏళ్లు పైబడిన పోలీసులకు పదవీ విరమణ

## యూపీ సర్కార్ ఉత్తర్వులు జారీ



ఉత్తరప్రదేశ్,అక్టోబర్28 : పోలీస్ శాఖలో 50 ఏళ్లు పైబడిన వారిని పదవీ విరమణ చేయాల్సిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిర్బంధ పదవీ విరమణకు సంబంధించి ఉత్తర్వులు కూడా వెలువ డ్డాయి. ఈ మేరకు 50ఏళ్లు పైబడిన పోలీసుల జాబితాను తయారు చేయాలని ఏడీజీ ఎస్టాబ్లిష్‌మెంట్ అన్ని పోలీసు విభాగాలు, కమిషన ర్‌లను ఆదేశించింది. ఇందులో భాగంగా పోలీసుల పని సామర్థ్యం, ??అవినీతి మొదలైన అనేక ప్రమాణాలను పరిశీలనలోకి తీసుకోను న్నారు. నవంబర్ 30 నాటికి అధికారులందరూ 50 ఏళ్లు పైబడిన పోలీసుల ట్రాక్ రికార్డును పరిశీలించి వారి పదవీ విరమణపై నిర్ణయం తీసుకుంటారు. ఉన్నతాధికారులు మొదలు.. కానిస్టేబుళ్ల వరకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి. ఇది ఎక్కడో కాదు.. యూపీలోని యోగి సర్కార్ తీసుకున్న నిర్ణయం.. పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం ఇలాంటి కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే స్క్రీనింగ్ పనులు కూడా ప్రారంభించారు. మార్చి 30, 2023 నాటికి 50 ఏళ్లు నిండిన పోలీసు సిబ్బందికి వారి ట్రాక్ రికార్డ్‌ను పరిశీలించిన తర్వాత తప్పనిసరి పదవీ విరమణ చేయించనున్నారు. ఈ ఆర్డర్‌ను ఎస్టాబ్లిష్‌మెంట్ సంజయ్ సింఘాల్ అన్ని రేంజ్‌లు జోన్‌లు/మొత్తం 7 పోలీస్ కమీషనర్‌లతో పాటు అన్ని పోలీసు విభాగాలకు పంపారు. ట్రాక్ రికార్డు ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నారు. నవంబర్ 30 నాటికి అధికారులందరూ 50 ఏళ్లు పైబడిన పోలీసుల ట్రాక్ రికార్డును పరిశీలించి నిర్బంధ పదవీ విరమణపై నిర్ణయం తీసుకుంటారు. అలాంటి పోలీసుల జాబితాను ప్రధాన కార్యాలయానికి పంపిస్తామన్నారు. పీఏసీలో మోహరించిన పోలీసుల జాబితాను నవంబర్ 20లోగా పంపాలని ఆదేశాలు జారీ చేసింది. రిపోర్టింగ్ ప్రకారం, అవినీతి ఆరోపణలు కలిగిన పోలీసులపై పదవీ విరమణ వేటు వేయనున్నారు. అయితే ఇక్కడ సంబంధిత పోలీస్ అధికారులు, లేదా కానిస్టెబుల్స్‌కు సంబంధించి ఫిజికల్ ఫిట్ నెస్ కంటే కూడా అవినీతి, ట్రాక్ రికార్డ్ కే ఎక్కువ ప్రాముఖ్యతనిస్తున్నారు. సర్వీసులో అవినీతికి పాల్పడినట్లు తేలినా, లేదంటే చెడు ప్రవర్తన కలిగి ఉన్నట్లు తేలితే.. అలాంటి వారికి వెంటనే రిటైర్మెంట్ ఇచ్చేస్తారు. ఈ విషయంలో ఏడీజీ ఎస్టాబ్లిష్‌మెంట్ అటువంటి పోలీసుల ట్రాక్ రికార్డ్‌ను సమర్పించాలని కోరింది. ఆ రిపోర్ట్ ఆధారంగా సంబంధిత వ్యక్తులపై నిర్ణయం తీసుకోనున్నారు. యూపీ పోలీసుల పనితీరును మెరుగుపరచడానికి యోగి ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా వందలాది మంది పోలీసులకు బలవంతంగా పదవీ విరమణ వేటు వేసింది. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం లేని అధికారులు లేదా ఉద్యోగులను తొలగిస్తామని, తెలివైన, సమర్థులైన అధికారులకు బాధ్యతలు అప్పగిస్తామని ఇటీవల సీఎం యోగి చెప్పారు.

# వాహనాల తనిఖీ పేరుతో 18.50 లక్షలను కాజేసిన కానిస్టేబుల్



హైదరాబాద్,అక్టోబర్28 : దారి దోపిడి కేసులో పంజాగుట్ట పీఎస్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ బళ్లారి శ్రీకాంత్‌ను రాచకొండ సీపీ డీఎస్ చౌహన్ సర్వీసు నుంచి తొలగించారు.ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీ పేరుతో 18.50 లక్షల నగదును ఏఆర్ కానిస్టేబుల్ బళ్లారి శ్రీకాంత్ కాజేసినట్లు విచారణలో తేలింది. ఏఆర్ కానిస్టేబుల్ బళ్లారి శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఏఆర్ కానిస్టేబుల్ బళ్లారి శ్రీకాంత్ చట్టవిరుద్ధమైన, నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడ్డాడని తెలుసుకుని.. 2018 బ్యాచ్‌కి చెందిన కానిస్టేబుల్‌ను సర్వీసు నుంచి రాచకొండ సీపీ తొలగించారు. పోలీసు సిబ్బంది ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, విధుల పట్ల నిర్లక్ష్యం ఉన్న కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ సీపీ హెచ్చరించారు. అసలేం జరిగిందంటే.. ఎన్నికల దృష్ట్యా 26వ తేదీన ఓ కారును తనిఖీ చేయాలని బైక్‌పై యూనిఫాంలో ఉన్న ఇద్దరు పోలీసులు అడ్డగించారు. కారులో ఉన్న మహిళ నుంచి రూ.18,50,000/- డబ్బులు వసూలు చేసి వెళ్లిపోయారు. బాధితురాలు అర్ధరాత్రి 12:40 గంటలకు పంజాగుట్ట పీఎస్‌కి వెళ్లి జరిగిన సంఘటనను వివరిస్తూ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయబడింది. ఈ సంఘటనపై రాచకొండ పోలీస్ కమీషనర్ విచారించగా.. పోలీస్ కానిస్టేబుల్ ప్రమేయంపై వాస్తవాలు తెలుసుకుని క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. అతనిని సర్వీస్ నుండి తొలగించి కఠిన చర్యలు తీసుకున్నారు. అలాగే పోలీసు సిబ్బంది ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# హ్యాట్రిక్ లక్ష్యంగా దూసుకుపోతున్న కారు

(మొదటిపేజీ తరువాయి)

స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన బహిరంగసభలో పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని.. ఆ పార్టీలు తెలంగాణకు ఏమీ చేయలేదన్నారు. ఈ ఎన్నికల్లో డకౌట్.. కాంగ్రెస్ రనౌట్.. బీఆర్ఎస్ సెంచరీ కొడుతుందన్నారు హరీష్‌రావు. ఇక వరంగల్‌ఉమ్మడి జిల్లాలో మెజారిటీ స్థానాల్లో గెలుపు పై ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్ పార్టీ. ట్రబుల్ షూటర్‌గా రంగంలోకి దిగారు మంత్రి హరీష్ రావు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగసభలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజయ్య, కడియం శ్రీహరి మధ్య సయోధ్య కోసం ప్రయత్నించారు. నేతల మధ్య విభేదాలు, క్యాడర్‌లో అలకల్ని చక్కదిద్దారు మంత్రి హరీష్‌రావు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్లు అమ్ముకుంటున్నారని, గాంధీభవన్‌లో ధర్నాలే అందుకు నిదర్శమన్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాను స్పెషల్‌గానే చూడాల్సి ఉంటుంది. ఆ మాటకొస్తే తెలంగాణ ఉద్యమం నుంచీ ఖమ్మం జిల్లాలో పొలిటికల్ వేవ్ చాలా డిఫరెంట్‌గా కనిపిస్తూ వస్తోంది. అందుకే, 2014 తరువాత జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి విభిన్నమైన తీర్పునిచ్చింది ఖమ్మం ఖిల్లా. దాదాపు పదేళ్లుగా అధికార పార్టీకి ఖమ్మం రాజకీయాలు కొరకరాని కొయ్యగానే ఉంది. దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ పట్టుబిగించాల్సిన జిల్లా ఖమ్మమే. ఇక్కడ అన్ని సీట్లూ కాకపోయినా.. మెజారిటీ స్థానాలు గెలిస్తే చాలు పొలిటికల్ టర్న్ వచ్చినట్టే లెక్క.ఇప్పుడా పొలిటికల్ టర్న్‌కు టైం వచ్చిందని భావిస్తోంది బీఆర్ఎస్. పైగా ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు గట్టి లీడర్లే ఉన్నారు. మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఎంపీ నామా నాగేశ్వరరావుతో పాటు ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు మరో ముఖ్యనేత జలగం వెంకట్రావు కూడా పార్టీ వెంట ఉన్నారు. అందుకే, ఖమ్మం జిల్లాపై ఈసారి పట్టుబిగించాలని చూస్తోంది బీఆర్ఎస్. జిల్లాకు అండగా ఉంటారనుకున్న తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నా సరే.. ముందుగా అనుకున్న వ్యూహంతోనే వెళ్తోంది బీఆర్ఎస్.ఈసారి ఖమ్మం జిల్లా నుంచి మెజారిటీ సీట్లు గెలవడమే అధికార పార్టీ ముందున్న లక్ష్యం. కానీ, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఖమ్మం జిల్లాను క్లీన్‌స్వీప్ చేస్తామంటూ ఛాలెంజ్ చేసింది. ఈ ఛాలెంజ్‌ను సీరియస్‌గా తీసుకుంది బీఆర్ఎస్. ఏకంగా సీఎం కేసీఆరే రంగంలోకి దిగారు. ఏ నేతలను చూసుకుని తమ బలం పెరిగిందని కాంగ్రెస్ భావిస్తోందో.. వారిపైనే విరుచుకుపడ్డారు సీఎం కేసీఆర్. ఇక్కడ కేసీఆర్ లక్ష్యం ఒక్కటే. పొలిటికల్‌గా ఖమ్మం జిల్లాలో బలపడాలి. ఇదే టార్గెట్. ఇందుకోసం తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి నేతలను పార్టీలోకి తీసుకున్నారు. కానీ, అంతర్గత కుమ్ములాటలు, ఆధిపత్యం కారణంగా ఖమ్మం జిల్లాలో అనుకున్న రిజల్ట్ తీసుకురాలేకపోయారన్నది కేసీఆర్ చేస్తున్న డైరెక్ట్ అటాక్. అసెంబ్లీ ఎన్నికల్లో తుమ్మల ఓడిపోయినా సరే.. పిలిచి మంత్రిని చేశానన్నారు.

# అంబానీకి బెదిరింపు మెయిల్!

## రూ.20 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తామంటూ బెదిరింపు

న్యూఢిల్లీ,అక్టోబర్28 : భారతదేశంలోని అత్యంత సంపన్న వ్యాపారవేత్తలలో ఒకరైన ముఖేష్ అంబానీ. ఆయన సంపద రోజురోజుకు పెరిగిపోతోంది. భారత్‌లోనే కాకుండా ప్రప్రపంచ వ్యాప్తంగా వ్యాపారవేత్తగా మంచి గుర్తింపు ఉంది. ఇప్పుడు అంబానికి ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి హత్య బెదిరింపు వచ్చింది. సదరు వ్యక్తి ఈమెయిల్ ద్వారా రూ.20 కోట్లు డిమాండ్ చేసి, చెల్లించకుంటే చంపేస్తానని పేర్కొన్నట్లు తెలుస్తోంది. తన వద్ద అద్భుతమైన షార్ప్ షూటర్లు ఉన్నారని ఇమెయిల్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు ప్రారంభించారు.పోలీసులకు అందిన సమాచారం ప్రకారం.. అక్టోబర్ 27న ముఖేష్ అంబానీ ఈమెయిల్ ఐడీకి ఈమెయిల్ వచ్చింది. ఈ మెయిల్‌లో ముఖేష్ అంబానీని డబ్బు డిమాండ్ చేశాడు. ఇవ్వకుంటే చంపేస్తామని ఇంగ్లీషులో రాసి ఉంది. ఈ విషయాన్ని ముఖేష్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జ్ పోలీసులకు సమాచారం అందించారు. ముంబైలోని గామాదేవి పోలీసులు గుర్తు తెలియని వ్యక్తిపై ఐపీసీ సెక్షన్లు 387, 506 (2) కింద కేసు నమోదు చేశారు. ఈ కోణంలో పోలీసులు విచారణ ప్రారంభించారు. ముకేశ్ అంబానీ, ఆయన భార్య నీతా అంబానీలకు ఇంతకుముందు కూడా హత్య బెదిరింపులు వచ్చాయి. ఇక 2021 సంవత్సరంలో అంబానీ నివాసం ఆంటీలియా సమీపంలో పేలుడు పదార్థాలతో కూడిన ఓ స్కార్పియో కారును నిలిపి ఉంచడం అప్పట్లో పెద్ద కలకలం సృష్టించింది. ఈ ఘటన జరిగిన వారం రోజులకే స్కార్పియో యజమాని మన్‌సుఖ్ హీరేన్ అనుమానాస్పద రీతిలో చనిపోవడం సంచలనంగా మారింది. ఈ కేసులను తొలుత ఇన్‌స్పెక్టర్ సచిన్ వాజే దర్యాప్తు చేపట్టగా.. తర్వాత ఆయనే ప్రధాన సూత్రధారిగా తేలడం గమనార్హం. దీంతో ఎన్ఐఏ అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. ఈ ఘటన తర్వాత నుంచి ముకేశ్ అంబానీ, ఆయన కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వమే భద్రత కల్పిస్తోంది. అలాగే అక్టోబర్ 6, 2022 న, అతన్ని బెదిరించిన వ్యక్తిని బీహార్ లో అరెస్టు చేశారు. నిందితుడిని 30 ఏళ్ల రాకేష్ కుమార్ మిశ్రాగా గుర్తించారు. అక్టోబర్ 5, 2022న, నిందితులు రిలయన్స్ ఫౌండేషన్ ఆసుపత్రికి ఫోన్ చేసి అంబానీ కుటుంబాన్ని చంపుతామని బెదిరించారు. అంతేకాదు ఆసుపత్రి మొత్తం బాంబులు పెడతామంటూ బెదిరించాడు. ఈ సమయంలో పోలీసులు నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడు నిరుద్యోగి అని పోలీసులు గుర్తించారు. అయితే తాజాగా అక్టోబర్ 27న అంబానీ కంపెనీకి చెందిన ఓ ఇ-మెయిల్ ఐడీకి గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఈ బెదిరింపు మెయిల్ రావడం కలకలం రేపుతోంది. దీనిపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. త్వరలో పూర్తి వివరాలు రాబడుతామని పేర్కొన్నారు.

# ఈ శ్రామిక మహిళలకు కూర్చునే హక్కు కూడా లేదా!

కొందరి సమస్యలు ..చూసే వారికి పెద్ద సమస్యగా అనిపించదు. కొన్ని కష్టాలు చూస్తే తెలియదు ..అనుభవిస్తేనే అర్థమవుతుంది. షాపింగ్ మాల్స్‌లో రోజంతా నిల్చుని పనిచేసే శ్రామిక మహిళలు పడే ఇబ్బందులు కూడా అలాంటివే. చిరునవ్వుతో కస్టమర్లకు ఆహ్వానాలు పలుకుతారు. కానీ, ఆ నవ్వుల వెనుక ఎంతటి విషాదం ఉందో తెలిస్తే హృదయాలు బరువెక్కక మానవు. ఇప్పుడు పండగ ల సీజన్ నడుస్తోంది.. దేశమంతా పండుగల సంబరాలే కానీ ఆ మాల్స్‌లో పని చేసే మహిళలకు పండగ పూట కుటుంబంతో కలిసి భోంచేసే అదృష్టం కూడా లేదు. ఇంతకూ వారి సమస్యలేంటో చూద్దాం.. షాపింగ్ మాల్స్, బట్టల షాపులు, పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లలో పనిచేసే మహిళలు ఎప్పుడూ నిల్చునే కనిపిస్తారు. పక్కన కనీసం కూర్చోవడానికి స్టూలుకానీ, కుర్చీ కానీ కనపడదు. ఇవేవీ మనకు పట్టదు. ఉదయం 9 గంటలకు డ్యూటీకి వచ్చింది మొదలు రాత్రి 9 గంటలకు డ్యూటీ దిగేంత వరకు సుమారు 12 గంటల పాటు కంటిన్యూగా నిలబడే ఉండాల్సిన ఉద్యోగం వారిది. మహిళలు షాపింగ్‌మాల్స్‌లో కూర్చునే హక్కును కల్పిస్తూ దేశంలో మొట్టమొదటిసారిగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం చట్టం తెచ్చింది. ఆ తరువాత తమిళనాడు ప్రభుత్వం కూర్చునే హక్కును కల్పిస్తూ చట్టం చేసింది. కేరళ చట్టంలో ప్రతి కార్మికునికి వారానికి ఒకరోజు సెలవుదినంగా ఇవ్వాలని, మహిళా కార్మికులను రాత్రి 9 నుంచి ఉదయం 6 గంటల వరకు పని చేయించరాదని పేర్కొన్నది. తప్పనిసరి పరిస్థితులు ఎదురైనప్పుడు ఐదుగురు కార్మికులు ఓ గ్రూపుగా ఉండాలి. అందులో ఇద్దరు మహిళలు ఉండాలి. వారికి తగిన రక్షణ కల్పించాలి. ఇంటి వరకూ రవాణా సౌకర్యం కల్పించాలని చెప్పబడింది. షాపుల్లో నిలబడి పని చేసే వారికి వారి పని ప్రదేశాలలో కూర్చోవటానికి సౌకర్యం కల్పించాలని స్పష్టంగా చట్టంలో వివరించబడింది. మన రెండు తెలుగు రాష్ట్రాలలో ఇది హక్కుగా, చట్టంగా లేకపోవడం విచారకరం. తక్షణం ఈ సమస్యపై రెండు ప్రభుత్వాలు చట్టం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో వందలాది షాపింగ్ మాల్స్, జ్యూవెలరీ మార్టులున్నాయి. వీటిలో వేలాది మంది శ్రమజీవులు ఉపాధికై పని చేస్తున్నారు. వీరికి కార్మిక చట్టాలు అమలు కావడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు ఇవ్వటం లేదు. గంటలకొద్దీ నిలబడటం వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. అత్యధిక చోట్ల మహిళలకు కూర్చునే సౌకర్యం లేదు. కస్టమర్లు లేనప్పుడు కూడా కూర్చునేందుకు లేదు. ఈ మహిళలకు నిలబడి ఉండటం కారణంగా మూత్రాశయ వ్యాధులు, కాళ్లపై వెరికోస్ వెయిన్స్ (నరాలు ఉబ్బటం) వ్యాధి, వెన్నుపూస, నడుమునొప్పి వంటి సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయి. కొన్ని మాల్స్‌లో 10 నిమిషాలు మాత్రమే వాష్‌రూమ్‌కు వెళ్లాలనే నిబంధన ఉంది. బాత్‌రూమ్‌కు వెళ్లిన ప్రతిసారి బయోమెట్రిక్‌లో నమోదు చేయాలి. కార్మికులు లిఫ్ట్ ఎక్కడానికి వీలు లేదు. ఎన్ని సార్లయినా, ఎన్ని అంతస్తులైనా మెట్లపై నడవాల్సిందే. పీరియడ్స్ సమయంలో మహిళల బాధ వర్ణనాతీతంగా ఉంటుంది. కార్మికులకు భోజనాలు చేయడానికి సౌకర్యాలు లేవు. టాప్‌లోర్‌లో వాష్‌రూముల దగ్గర భోజనాలు చేస్తుంటారు. వీరికి పని ఎక్కువ, వేతనం తక్కువ. కొనుగోలుదార్లు చూసిన బట్టలు, వస్తువులను సర్దటమే వీరి ప్రధాన పని. రూ.6 వేల నుంచి 14 వేల వరకు వేతనాలు చెల్లిస్తున్నారు. పెద్ద మాల్స్‌లో కనీస వేతనం, ఇఎస్ఐ, పిఎఫ్‌లు అమలు చేస్తున్నా పని గంటలు చట్ట ప్రకారం అమలు చేయటం లేదు. కార్మికులకు ప్రోత్సాహకాలు, బోనస్ పేరుతో పోటీ పెంచుతున్నారు. ఒక్కో అంతస్తులో ప్రతి రోజూ 'మంచి ఉద్యోగి' పేరిట ఎంపిక చేస్తారు. ఇందుకోసం అమ్మకాలు పెంచాలంటూ విపరీత మైన టార్చర్ ఉంటుంది. తెలుగు రాష్ట్రాలలో ఎక్కడా 8 గంటల పని విధానం అమలు కావటం లేదు. 10 నుంచి 12 గంటలపాటు కనీసంగా వీరు పని చేయాల్సి వస్తున్నది. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు రోజులో రాక పోకలు కలుపుకుంటే 14 నుంచి 16 గంటలు ఈ పనిలో ఉండాల్సి వస్తున్నది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెలవులు అమలు కావటం లేదు. ఒక్కరోజు సెలవు తీసుకుంటే రెండు రోజుల వేతనాన్ని కత్తిరిస్తున్నారు.కేరళ, తమిళనాడు తరువాత దేశంలో ఎక్కడా ఇది చట్టంగా రూపుదాల్చలేదు. మహిళోద్దారకులు గా తమను తాము కీర్తించుకునే తెలుగు ముఖ్యమంత్రు లకు ఈ సమస్య పట్టడంలేదు. విజయవాడ, విశాఖ, తిరుపతి, రాజమండ్రి, కాకినాడ లాంటి నగరా లలో వీరి సంఖ్య వేలల్లో ఉంటుంది. ఇక, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల సమస్య కూడా తీవ్ర మైన అంశంగా ఉంది. తక్షణం వీరి సమ స్యలకు పరిష్కారాన్ని చూపించాల్సిన బాధ్యత ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రభుత్వాలపై ఉంది..

# సరిహద్దులు లేని సామాజిక మాధ్యమాలు



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతూ, నిత్య నూతన ఆవిష్కరణలు చోటు చేసుకుంటున్న తరుణంలో ప్రచార ప్రసార మాధ్యమాలలో విప్లవాత్మక మార్పులు క్షణక్షణం జరుగు తున్నాయి. వాటన్నిటి కన్నా ప్రస్తుతం నిరక్షర గ్రామీణుల నుండి నిరంతర పరిశోధకుల వరకు చేతిలో అందుబాటు లోకి వచ్చాయి. అధునాతన సెల్ ఫోన్లు, వాటి ద్వారా ప్రధాన స్రవంతిలోని మీడియాను మించి సోషల్ మీడియా పని చేయడం సర్వత్రా కనిపిస్తున్నది. చేతిలో సెల్ ఫోన్ లేకుండా, పొద్దున లేచింది లగాయతు, రాత్రి నిద్రించే వరకు, సోషల్ మీడియాలో నిమగ్నం కాని వారు ఉంటారా అన్నది సందేహా త్మకమే. సోషల్ మీడియా అంతగా ప్రభావం చూపుతున్న

ఈ రోజులలో ఎన్నికల సంబంధ అంశాలు, వేగవంత ప్రచారాలకు, సమాచార చేరవేతలకు సామాజిక మాధ్యమాల పాత్ర అద్వితీయం, అపూర్వం, అసమానమైంది. గతంలో ఎన్నికలు వస్తున్నాయన గానే గ్రామ గ్రామాన గోడమీద రాతలు ప్రత్యక్ష మయ్యేవి. కాగితాలపైన, ఆపై ప్రింటింగ్ ప్రెస్ ద్వారా ముద్రితాలైన అభ్యర్థుల వివరాలు, వీలేతై ఫోటోలు, ఎన్నికల గుర్తులతో ఇంటింటికీ తలుపులపై, ఆపై జన సమ్మర్ద అనుకూల ప్రదేశాలలో అతికించ బడేవి. తర్వాతి కాలంలో బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, కటౌట్లు, కర పత్రాలు, గోడ పత్రికలు, ఎన్నికల వాగ్దానాల, హామీలతో కూడిన బ్రోచర్లు. అన్ని వనరుల వినియోగం ప్రచారానికి ఉపయోగించడం ఆచరణలోకి వచ్చింది. ఇటీవలి కాలంలో ఎన్నికలలో వీటికి తోడు రికార్డెడ్ వాయిస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రజలకు అభ్యర్థులు స్వయంగా తమ విజ్ఞప్తులను వినిపించడం జరిగింది. ప్రసార మాధ్యమాలలో స్క్రోలింగ్ లు, యాడ్స్, జన ప్రవంతిలో గల వివిధ పత్రికల పెయిడ్ ఆర్టికల్స్ ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహింప బడేవి. రానురాను ఎన్నికల కమిషన్ దృష్టి అధికమవు తుండడం, శాసన సభలో పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల వ్యయంకు సంబంధించి ఖచ్చితమైన నిబంధన లుండడం, నిర్ణీత ఖర్చుకు సంబంధించి, లక్ష్మణ రేఖ దాటినట్లు రుజువైతే, గెలిచినా పదవి పోవడం ఖాయమని, ఖచ్చితమైన పాటింపులు ఉండడంతో అభ్యర్థులు, వారి అనుచరులు, అభిమానులు, ప్రత్యర్థులు, వారి అనుచర గణాలు, ప్రత్యామ్యాయాలపై దృష్టి పెడు తున్నారు.

ఆ లోపునే ఖర్చు చేయడమే కాక నామినేషన్ వేసినప్పటి నుంచి ప్రతిపైసాకు తప్పని సరిగా లెక్క చూపాల్సిందే. అలాగని ఎక్కువ ఖర్చు చేసినా తక్కువ చూపితే సరిపోదు. అభ్యర్థులు వినియోగించే ప్రచార సామగ్రి, ప్రచారానికయ్యే ఖర్చులను, వెంట వచ్చే మద్దతు దారులు, కార్యకర్తలకు టీలు, టిఫిన్లు తదితరమైన వాటికి మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకొని జిల్లా ఎన్నికల అధికారి నిర్ణయిస్తారు. నేటి సమాజంలో




ఎన్నికల్లో బాగా ఖర్చు పెట్టగల వ్యక్తులను మాత్రమే పార్టీ అభ్యర్థులుగా ఎంపిక అవుతున్నారు. అవినీతి కూడా కొలమానంలో లేకుండా పోతోంది. దీన్ని కప్పి పుచ్చెందుకు, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా క్షణాలలో వేలాది మందికి గ్రూపుల ద్వారా పోస్టులు శరవేగాన్ని సవాలు చేస్తూ వెళుతున్నాయి.

ఎన్నికలకు 48 గంటలకు ముందుగా ప్రచారం చేయకూడదు. ప్రచార రూపంలో ఎస్ఎంఎస్‌లు కూడా నిషేధ మని నిబంధనలు కఠినంగా ఉన్నాయి. అయినా ప్రధానంగా సాంప్రదాయక ప్రసార, ప్రచార సాధనాలకు పరిమితులు ఉండి, ఉన్నదున్నట్లు ప్రచురించే, ప్రసారం చేసే అవకాశాలు లేని, రాయడానికి, మాట్లాడడానికి వీల్లేని, నిఘంటువు లలో చోటు చేసుకోని, అసభ్య, అమానుష, అప్రజాస్వామిక భాష రాజ్యమేలుతున్న స్థితిలో సామాజిక మాధ్యమాలు అడ్డూ, అదుపూ లేని నేరుగా, వీడియో, ఆడియో రికార్డింగులు, మార్ఫింగులు, ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్టుగా, వెనువెంటనే సెల్ఫోన్ల ద్వారా గమ్యాలకు చేరుస్తున్నాయి. పొగడ్తలూ, తెగడ్తలూ, సత్, దుష్ప్రచారాలు తేడా లేకుండా, అస్మదీయుల, తస్మదీయులనే భేదాలు లేకుండా ఇష్టా రాజ్యంగా వైరల్ అవుతున్నాయి.

పైగా ఎవరి స్వాధీనంలో లేని, పైసా ఖర్చుకాని, నియంత్రణ ఊసే కానరాని సదరు మాధ్యమాల ద్వారా జరుగుతున్న పోస్టింగుల ప్రచార పరంపరనే ప్రస్తుతం ఎన్నికలలో ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నాయి. తామే ఉద్యమాలను, ప్రభుత్వాలను నడిపిస్తున్నామని, ఎవరు గెలవాలో, ఎవరు ఓడలో తమ నిర్ణయానుసారమే జరుగుతుందని భావించే, భ్రమించే, ఆత్మ వంచన చేసుకునే పార్టీల మానస పుత్రికలైన పత్రికలకు, ఛానళ్ళకు సమాంతరాలుగా సామాజిక మాధ్యమాలు పని చేస్తున్నాయి.

# కష్టకాలంలో కాంగ్రెస్ క్యాడర్ ను ఏకం చేశాను



- కష్టకాలంలో కాంగ్రెస్ క్యాడర్ ను ఏకం చేశాను
- అధిష్టానం పెద్దల హామీ మేరకే పార్టీలోకి తిరిగి వచ్చా...
- కార్యకర్తల అభీష్టం మేరకే.. రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ
- ఐదు నెలలలో గ్రామాలు తిరిగి కార్యకర్తలను ఏకం చేశా...
- మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి

(కాశిరెడ్డి ఆదిరెడ్డి)

భీమదేవరపల్లి అక్టోబర్ (ప్రజామంటలు) : అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన వేళ కాంగ్రెస్ పార్టీ నిన్న (అక్టోబర్ ప్రకటించిన సెకండ్ లిస్టు పార్టీలో ప్రకంపనలు రేపుతుంది. హుస్నాబాద్ నియోజకవర్గంలో తనను కాదని పొన్నం ప్రభాకర్ కు జాబితాలో చోటు దక్కడంతో టికెట్ ఆశించిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. శనివారం ఆయన ములుకనూరులో కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో ఆయనను చూసి కార్యకర్తలు ఆయన అభిమానులు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ అధిష్టానం పెద్దల హామీ మేరకే పార్టీలోకి వచ్చానని అన్నారు. తనకే సీటు ఇస్తానని వాగ్దానం ఇచ్చి స్థానికేతరుడికి ఇవ్వడం దారుణమని అన్నారు. గత ఐదు నెలలుగా ఇంటింటికి కాంగ్రెస్ గడపగడపకు ప్రవీణ్ అన్న పేరుతో అసంతృప్తితో ఉన్న క్యాడర్ను ఏకం చేశానని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ కొరకు తీవ్ర కృషి చేశానని అన్నారు. అధిష్టానం తీసుకున్న నిర్ణయం తనను తన కార్యకర్తలను తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని అన్నారు. కార్యకర్తలతో చర్చించి రెండు రోజుల్లో తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని అన్నారు. తాను నుండి వరకు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ అభివృద్ధి ఇప్పటికీ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. గతంలో అలయన్స్ లో భాగంగా సిపిఐకి కేటాయించినప్పుడు కార్యకర్తలను సముదాయించి పార్టీ ఆదేశాలను గౌరవించాలని అన్నారు. సైలెంట్ గా ఉన్న కార్యకర్తలను ఉత్తేజపరిచి పార్టీ కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా చేశారని అన్నారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# నవ్వుతూ నవ్వుతూ



ప్రతిమనిషి జీవితంలో ఒక మలుపు ఉంటుంది.అది సాధారణంగా అయితే చదువు విషయం లేకుంటే పెళ్లి విషయం.

అట్లాంటిదే ఈ కథ.ఏడుస్తూ కూచున్న బిడ్డ అఖిల తో తండ్రి వెంకటయ్య చెప్పిన సముదాయింపు ఈ కథ. అది 1980 స ంవత్సరం.అఖిలని ప్రైవేటుగా పరీక్ష కట్టించారు తల్లిదండ్రి ఆర్థికంగా కాలేజీలో చదివించే స్తోమతు లేక.అయితే పరీక్షకి సంబంధించిన నోట్స్ కానీ పుస్తకాలు కానీ మొత్తం దొరికే ఏర్పాట్లు చేయలేదు.కొనే స్థోమతలేక పాత విద్యార్థులు ఎవరున్నారు వెతుక్కుని వాళ్ళని బతిమిలాడి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉన్న రోజులవి.అసలే వ్యాకరణం అర్థం కాక నోట్స్ కూడ సరిగా లేక ఏడుస్తూ కూచున్న అఖిలని తండ్రి వచ్చి భుజంపై చెయ్యి వేసి ఓదార్చి నీకు ఎంత వివరం దొరికితే అంతే చదువు.ఊరికే కలత పడకు.ఏడుపు వల్ల తలనొప్పి, కళ్ళు నొప్పి మళ్లీ రేపు పరీక్ష ఉంది కనుక కొద్దిసేపు ఏమీ ఆలోచన లేకుండా నిద్రపో తల్లీ!అని ఇంకొక విషయం తల్లీ నాకు ఆర్థికంగా నా పిల్లలని మంచి కాలేజీలలో చదివించే స్తోమత లేదు. కానీ అవకాశం ఉన్నంత వరకు విద్యని పెంచుకుంటూ పోవాలి తప్ప లేనిదాని గూర్చి ఎక్కువ విచారపడద్దు.విచారం వల్ల ఆరోగ్యం పాడు,నీ చుట్టూ ఉన్న నీవారినికూడ నువు విచారపెట్టిందానివి ఔతవు.తండ్రి చెప్తున్న మాటలకి కొద్దిగ ఊరట అనిపించింది అరుణకి. తండ్రి ఇంకా ఇలాొప్పసాగాడు.ఒక తరానికి ఇంకో తరానికి కొన్ని కొన్ని లాభాలు నష్టాలు ఉంటూనే ఉంటాయి. కొన్ని అనుకోకుండా కలిసివస్తాయి ఏ తరానికి ఐనా.ఎప్పటి మార్పుని అప్పుడు మనకి అర్థం కాకున్న స్వీకరించడానికి తయారుగా ఉండాలి.కొత్తవి నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి.ముఖ్యంగా అమ్మాయిలు అత్తవారింటికి వెళ్లాల్సి ఉంటుంది.భర్త అత్తమామలు,మరుదులు ఆడపడుచులు వీళ్ళందరితో ఉండాల్సి ఉంటుంది.భర్త ఆదాయం ఎక్కువ తక్కువ ఐనా అందరినీ ఉన్నదాంట్లో కలుపుకు పోయే గుణం బాగా అలవాటు కావాలి అంటే ముందు నువ్వు నవ్వుతూ మాట్లాడేఅలవాటు చేసు కోవాలి. నవ్వుతూ అందర్నీ పలకరించడం ఒక గొప్ప సంపద.ఆ సంపద పెరిగేదే కానీ తరిగేది కాదు.దానివల్ల మనల్ని ఎవరూ దూరం చేసుకోవాలి అనుకోరు.ఈ మాటలన్నీ నా మీద చాలా బాగా పని చేశాయి. అంతే కాదు నేను మిగిలిన పరీక్షలు ఉన్న పుస్తకాలతోనే చదివి చక్కగానే రాసి రెండవ శ్రేణిలో పాసయ్యాను.నాన్న ఆరోజు చెప్పిన మాటలు నా సంసార జీవితములో అడుగడుగునా ఉపయోగపడ్డాయి.

తర్వాత నేను నవ్వుతూనే ఉండడానికే ఎక్కువ సార్లు మొగ్గుచూపాను. దానివల్ల నాకు అనారోగ్య సమస్యలు కూడ ఎక్కువ ఎదురుకాలేదు. మన జీవితాల్లో అనుకున్నది దక్కకపోవడం దక్కింది నచ్చకపోవడం దాదాపు ప్రతి మనిషికి జరిగే విషయమే. అదే తలపోస్తూ ఉండకపోవడమే చేయగలిగే తక్షణ కర్తవ్యం.దక్కనిదాని గూర్చి బాధపడి ఇతరుల సంతోషాన్ని హరించడం హర్షించతగింది కాదు.

డా. భోజన్నగారి అనసూయ
నిజామాబాద్.99898 22494.

# ఏపీలో మూతపడ్డ ఆలయాలు

## ఏపీలో మూతపడ్డ ఆలయాలు

విజయవాడ,అక్టోబర్28 : పాక్షిక చంద్రగ్రహణంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలు మూతపడ్డాయి. శనివారం ఏపీలోని అన్ని ఆలయాల తలుపులు మూసివేశారు. దాదాపు 8 గంటల పాటు ఆలయాల తలుపులు మూసి ఉంచనున్నారు. అలాగే నేడు తెల్లవారు జాము నుంచి సంప్రోక్షణ అనంతరం ఆలయాలు తెరుచుకోనున్నాయి. ఇక, చంద్ర గ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయం మూసివేశారు. తిరిగి నేడు వేకువజామున 3:15 గంటలకు ఆలయ తలుపులను అర్చకులు తెరవనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ.. చంద్రగ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూసివేసాం.. రేపు ఉదయం ఆలయ తలుపులు తెరిచి శుద్ధి చేస్తారు.. సుప్రభాతం ఏకాంతంగా నిర్వహించి.. తోమాల, అర్చన సమయంలో భక్తులను దర్శనానికి అనుమతిస్తామన్నాని చెప్పారు. ఇవాళ 42 వేల మంది భక్తులకు దర్శనభాగ్యం కల్పించామని ఆలయ ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు. అలాగే, చంద్రగ్రహణం వల్ల నంద్యాల జిల్లాలోని శ్రీశైలం మల్లన్న ఆలయ ద్వారాలను అర్చకులు మూసివేశారు. శ్రీస్వామి అమ్మవారి ఉభయ ఆలయాలు, పరివార ఆలయాలను బంద్ చేశారు. రేపు తెల్లవారుజామున 5 గంటలకు అర్చకులు ఆలయ ద్వారాలు తెరచి ఆలయశుద్ధి, సంప్రోక్షణ చేయనున్నారు. రేపు ఉదయం 7 గంటల నుంచి భక్తులకు దర్శనానికి ఆర్జిత సేవలకు అనుమతించనున్నారు. ఈరోజు సాయంత్రం, రాత్రి జరిగే ఆర్జిత సేవ, శ్రీస్వామి అమ్మవారి కళ్యాణం నిలుపివేశారు. రాత్రి భక్తులకు అందించే అల్పాహారం కూడా నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ఇక, రాహుగ్రస్త పాక్షిక చంద్ర గ్రహణము కారణంగా ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానము కూడా చంద్రగ్రహణంతో మూసివేశారు. ఆగమశాస్త్ర ప్రకారము అమ్మవారి ప్రధానాలయం, ఇతర ఉప ఆలయముల కవాట బంధనం.. అమ్మవారికి పంచ హారతులను నిలిపి వేసి అర్చకులు కవాట బంధనం చేశారు. గ్రహణం అనంతరం రేపు ఉదయం వేకువజామున 3 గంటలకు అమ్మవారి ప్రధానాలయము, ఉప ఆలయముల కవాట ఉద్ఘాటన చేసి దేవతామూర్తులకు స్నపనాభిషేకములు చేయనున్నారు. రేపు ఉదయం9 గంటలకు ప్రతీ నిత్యము వలనే భక్తులకు దర్శనము పునః ప్రారంభించి ఆర్జిత సేవలు నిర్వహణ చేస్తారు. రేపు తెల్లవారుఝామున నిర్వహించు ఆర్జిత సేవలు, సుప్రభాతం, వస్త్రం సేవ మరియు ఖడ్గమలార్చనను నిలిపివేశారు. ఆ తర్వాత ప్రారంభమగు అన్ని ఆర్జిత సేవలు యధావిధిగా జరుగుతాయని ఆలయాధికారులు తెలిపారు. అలాగే, చంద్రగ్రహణం సందర్భంగా కాకినాడలోని అన్నవరం సత్యదేవుని ఆలయాన్ని అర్చకులు మూసివేశారు. ఉదయం 5 గంటలకు ఆలయ సంప్రోక్షణ అనంతరం వ్రతాలు దర్శనాలు ప్రారంభం అవుతాయి. ఇక, మహానందిలో ఆలయం మూసివేశారు. దేవతామూర్తులకు పవిత్రంతో ఆఛ్ఛాదన చేసిన వేద పండితులు.. ఉదయం 6 గంటలకు ఆలయ శుద్ధి, సంప్రోక్షణ.. 8 గంటల నుంచి భక్తుల సందర్శనకు అనుమతి ఇచ్చింది. ఇక, చంద్రగ్రహణం కారణంగా పద్మావతి అమ్మవారి ఆలయాన్ని అధికారులు మూసివేశారు. ఉదయం ఐదు గంటలకు ఆలయ శుద్ధి అనంతరం తెరిచుకోనున్న ఆలయం.. అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయం పాక్షిక చంద్ర గ్రహణం సందర్భంగా మూసివేశారు.

# యూపీ గ్యాంగ్‌స్టర్ పొలిటీషియన్ అన్సారీకి పదేళ్ల జైలు

లక్నో, అక్టోబర్ 28 : ఉత్తరప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ టర్న్డ్ పొలిటీషియన్, మాజీ ఎమ్మెల్యే ముఖ్తార్ అన్సారీ మరోసారి భారీ షాక్ తగిలింది. హత్య, హత్యాయత్నం కేసుల్లో ముఖ్తా ర్ అన్సారీని దోషిగ తేల్చిన ఘాజీపూర్ కోర్టు శుక్రవారం పదేళ్ల జైలుశిక్ష, భారీ జరిమానా విధించిం ది. 2009 గ్యాంగ్‌స్టర్స్ యాక్ట్ కేసులో అన్సారీని ఘాజీపూర్ జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి (ఎంపీ- ఎమ్మెల్యే) అరవింద్ మిశ్రా.. అన్సారీని దోషిగా ప్రకటించారు. బందా జైలులో ఉన్న ముఖ్తార్ అన్సారీ విచారణను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన కోర్టు శుక్రవారం తుది తీర్పును వెలువరించింది. అన్సారీ అనుచరుడు, సోనూ యాదవ్‌ను కూడా దోషి తేల్చింది. సోనుకు 5 సంవ త్సరాల జైలు శిక్ష, రెండు లక్షల రూపాయల జరిమానా విధించింది. అయితే దీనిపై హైకోర్టులో అప్పీలు చేస్తామనీ, తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని ముఖ్తార్ అన్సారీ తరఫు న్యాయవాది లియాఖత్ తెలిపారు. 2009లో కపిల్ దేవ్ సింగ్ హత్యకు కుట్ర పన్నిన ఆరోపణలు వచ్చాయి. దీంతోపాటు మీర్ హసన్ అనే వ్యక్తిపై దాడికి సంబంధించిన మరో కేసు కూడా ఉంది. ఘాజీపూర్‌లోని కరంద పోలీస్ స్టేషన్‌లో ముఖ్తార్‌పై గ్యాంగ్‌స్టర్ కేసు నమోదైంది. అయితే 2011, 2023లో ఈ రెండు కేసుల్లో అన్సారీని కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో అన్సారీకి 1996లో విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) నాయకుడు నందకిషోర్ రుంగ్తా, 2005లో బీజేపీ ఎమ్మె ల్యే కృష్ణానంద్ రాయ్‌ను హత్య చేసిన కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష పడింది. ముఖ్తార్ అన్సా రీ మౌ సదర్ నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

prajamantalau daily pages (29-10)_times of varha main (13-2).qxd 10/29/2023 5:20 AM Page 4



# మరోకసారి సతీష్ బాబును ఆశీర్వదించండి

**హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూడండి**

**బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి**





**హుస్నాబాద్ 28 అక్టోబర్ (ప్రజామంటలు):** శనివారం హుస్నాబాద్ మండలంలో తోటపల్లి, గాంధీనగర్, మాలపల్లి, మదద, రాములపల్లి, పొట్లపల్లి, బంజెరుపల్లి, కూచనపల్లి, పందిళ్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. హుస్నాబాద్, హుజరాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జ్ మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో దేశంలోనే నంబర్ స్థానంలో నిలబెట్టిందని 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ, సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణంలో నెంబర్ వన్‌గా తెలంగాణ నిలిచిందని, పారిశ్రామిక రంగాలలో తెలంగాణకు పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాల కంపెనీలు వస్తున్నాయని ఇదంతా రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలితమేనని, తలసరి ఆదాయంలో,విద్యా, వైద్య రంగాల్లో మన రాష్ట్రానికి సాటి దేశంలో ఏ రాష్ట్రం లేదని, 2023 బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజారాజకంగా తయారు చేశామని మేనిఫెస్టోలో ఉన్న అన్ని అంశాలు కచ్చితంగా అమలు చేసి తీరుతామని, కేసిఆర్ మాట ఇస్తే తప్పదని ఇప్పటివరకు రెండుసార్లు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు ఈ అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగించాలంటే మూడోసారి అధికారాన్ని ఇవ్వాలని రాష్ట్రంలో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా, హుస్నాబాద్ నియోజకవర్గంలో సతీష్ కుమార్ ను అతి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా ప్రతి గ్రామంలో మహిళలు, ప్రజలందరూ ఘన స్వాగతం పలుకుతున్నారని మీయొక్క అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రతి గ్రామంలో ఇప్పటివరకు ఆయా గ్రామాలలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు అందించారు. ప్రతి గ్రామంలో ప్రజల నుంచి సతీష్ కుమార్ కు బీఆర్ఎస్ శ్రేణులకు అపూర్వ స్పందన వస్తుంది.

## పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు



**జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజామంటలు):** పోలీస్ అమరవీరుల సంస్మరణ (అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు) లో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం లో అడిషనల్ ఎస్పీ ప్రభాకర రావు సమక్షంలో పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఇందులో భాగంగా కానిస్టేబుల్ అధికారి నుండి ఏ ఎస్.ఐ స్థాయి అధికారి వరకు పోలీసులకు పని –జీవిత సమతుల్యత అనే అంశం పై మరియు ఎస్.ఐ పైస్థాయి ర్యాంకు పోలీసు అధికారులకు సమాజం లో లింగ సమానత్వాన్ని కాపాడడం లో పోలీస్ పాత్ర. అనే అంశం పై జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి వ్యాస రచన పోటీలను నిర్వహించారు.వ్యాస రచన పోటీలలో పాల్గొని మొదటి మూడు స్థానాలలో వచ్చిన వారికి జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31 రోజున బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది. ఆదేవిధంగా ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.

## ఈనెల 30, 31 తేదీలలో పోలింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు

**జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష**



**జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజామంటలు):** శాసన సభ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించుటకు ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. వచ్చే నవంబర్ 30 న కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి శాసన సభ నియోజక వర్గాల సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఈ నెల 30, 31 తేదీలలో ఆయా నియోజక వర్గం పరిధులలో సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణకు 2236 మంది సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## పోలీసుల తనిఖీలో రూ. 1,00,000 పట్టివేత




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 28 (ప్రజా మంటలు):** ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బడ లింగాపూర్ గండి హనుమాన్ అంతర్ జిల్లా పోలీస్ తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా కారులో 1.00,000 ల నగదును సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించడం జరిగినది అని ఎస్ఐ ఉమా సాగర్ తెలిపారు

## వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**మెట్ పల్లి అక్టోబర్ 28 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం లోని వివి రావు పేటలో జరిగిన మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ, బాపూజీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజు సదానందచారీ, మాజీ సర్పంచ్ జలపతి రెడ్డి, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతు శేఖర్, మహమ్మద్ రఫీ, గ్రామ శాఖల అధ్యక్షులు నానమ్ రాకేష్, రాజారెడ్డి, శ్రీనివాస్, మహేష్, నిర్వహక కమిటీ సభ్యులు మిణుగు చంద్రశేఖర్, వివేక్, గణేష్, పేనుకుల అశోక్, పన్నాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు



**రాయికల్ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, పి.శ్రీధర్ ఆదేశాల మేరకు జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిదిలోని రాయికల్ మం. మూటపల్లి, కొత్తపేట గ్రామాల్లో అక్రమ మద్యం దుకాణాలపై ఎక్సైజ్ సీఐ యస్.ప్రభాకర్ రెడ్డి ఆద్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ మద్యం కలిగిన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి., వారి వద్ద నుండి (29.9) లీటర్ల బీర్లు మరియు (5.58) లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకొన్నారు. ఈ మద్యం విలువ (13,614) రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్. ఐలు మేఘమాల, సరిత, రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వీర సైనికుల్లా ప్రతి ఒక్కరూ పని చేయాలి

**అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ బలం..**




జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణ భూత్, వార్డు స్థాయి కన్వీనర్, కో కన్వీనర్, ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్ర శేకర్ గౌడ్. వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాలను అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని, కెసిఆర్ కు జగిత్యాల సీటు బహుమతిగా అందజేయాలని, ముఖ్యమంత్రి ని హ్యాట్రిక్ సీఎం గా చేయాలని, గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమన్వయము చేసుకుంటూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, కౌన్సిలర్ లు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు కమిటీలా నియామకం..



**జమ్మికుంట అక్టోబర్ 28 (ప్రజామంటలు) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపెల్లి సత్యనారాయణ ఆమోదం మేరకు శనివారం నియామకం చేయడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పోతుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు రాజమౌళి, ముఖ్య సలహాదారులుగా పందిళ్ళ శంకర్, కార్యదర్శులుగా గుర్రపు మురళి మరియు ఎండి సలీం సహాయ కార్యదర్శిగా లింగంపల్లి లింగారావు లను జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న నియామకం జరిపి నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కసుబోజుల వెంకన్న మాట్లాడుతూ.... కమిటీ సభ్యులు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల అధ్యక్షుల తో ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ కార్డులను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొట్టే ప్రభుదాసు మరియు నాయకులు చిన్నింటి నాగేంద్ర, గడ్డం రమేష్, మొలుగూరి సమ్మయ్య, గుల్లి సమ్మయ్య, ఆకిన పెల్లి మహేందర్, జక్కె లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్‌ని కలసిన

**మడిపల్లి కాంగ్రెస్ నాయకులు**

**జమ్మికుంట అక్టోబర్ (ప్రజామంటలు):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఒడితల ప్రణవ్ అన్నను కాంగ్రెస్ అభ్యర్థిగా నియమించినందుకు గ్రామ కాంగ్రెస్ నాయకులు కలసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎగ్గెటి సదానందం, మ్యాకమల్ల అశోక్,ఎగ్గటి రమేష్, మైనారిటీ నాయకుడు ఫయాజ్, లక్కీ రోహిత్ తదితరులు పాల్గొన్నారు. ప్రణవ్ గెలుపు కోసం కలసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.



## జగిత్యాల బీజేపీలోకి విస్తృత చేరికలు

**ఆహ్వానించిన నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి**



**జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజా మంటలు):** శనివారం సారంగపూర్ మండల్ అర్పపల్లి గ్రామానికి చెందిన సారంగాపూర్ మండల్ టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దులూరి వంశీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన 150 మంది కార్యకర్తలు పెంబట్ల, ధర్మానాయక్ తాండకి చెందిన పలువురు యువకులు సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈరోజు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజు, సారంగాపూర్ మండల కోశాధికారి బొమ్మ కంటి ప్రమోద్, సారంగాపూర్ మండలం ఉపాధ్యక్షులు గొల్లపల్లి తిరుపతి, సారంగాపూర్ మండల బిజెపి అధ్యక్షులు దిటి వెంకటేష్, మండల గిరిజన మోర్చా నాయకులు అనిల్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





**జగిత్యాల పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ ఆవారి శివ కేసరి బాబు, నాయకులు ఆవారీ చందు సొంత ఖర్చులతో రూపొందించిన ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**టీటీడీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో**

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**కొడిమ్యాల అక్టోబర్ 28 (ప్రజామంటలు):** కొడిమ్యాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆధ్వర్యంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు "మహా అన్నదానం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఇందులో భాగంగా 50 మంది జంటలు వ్రతంలో పాల్గొనడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమాలు అర్చకులు నాగరాజు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా కన్వీనర్ మంచాల జగన్. జడ్పీటిసి పొనుగోటి ప్రశాంతి, సింగిల్ విండో చైర్మన్ రాజా నర్సింగరావు, నిర్మాణ కమిటీ సభ్యులు, దాతలు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్నదాతలు, ప్రసాద దాతలు, పూల డెకరేషన్ దాతలు, టెంట్ హౌస్ దాతలు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేశారు. ఇట్టి కార్యక్రమం విజయవంతం చేసిన దాతలకు, యూత్ సభ్యులకు నిర్మాణం కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు స్వామివారి అనేక అనేక మంగళ శాసనములు.

# పురగిరి క్షత్రియుల (పెరక) ఆత్మీయ సమ్మేళనం

## పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రం లోని బూసి లక్ష్మి నారాయణ గార్డెన్ లో పురగిరిక్షత్రియుల (పెరక) ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన అన్ని జిల్లాల కంటే జగిత్యాల జిల్లా అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. ఇదే విషయాన్నీ మంత్రి కేటీఆర్ సైతం ట్విట్టర్ లో పెట్టారన్నారు. జగిత్యాల అభివృద్ధికి తన సహాయ శక్తుల కృషి చేశానని, తొమ్మిదేండ్లలో జగిత్యాలకు తొమ్మిది గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశానన్నారు. జిల్లా కేంద్రం లో పేరుకలకు సంఘ భవనానికి స్థలాన్ని తప్పకుండ కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ పెరుకలు త్యాగానికి ప్రతి రూపకమన్నారు. సీఎం కేసీఆర్ కామారెడ్డి లో పోటీ చేయాలనీ తన ఎమ్మెల్యే సీటును గంప గోవర్ధన్ త్యాగం చేసి రాష్ట్రంపై తమ ప్రేమను, అభిమానాన్ని చాటుకున్నారన్నారు. పెరుకల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించి ముందుకు తీసుకెళ్తామన్నారు. అనంతరం నూతనంగా నియామకం అయిన జిల్లా పెరిక సంఘం యువ జన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్, జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు బాల



ముకుందం, పాక్స్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, పిఏసికఎస్ వైస్ చైర్మన్ కమలాకర్, పేరిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమౌళి, ఉపాధ్యక్షులు కట్ట రాజేందర్, సర్పంచులు బొడ్డు దామోదర్, అంకతి మల్లయ్య, నల్లపు తిరుమల్, ఉప సర్పంచ్ లు బొడ్డు బుచ్చన్న, రమేష్ ,జిల్లా యూత్ అధ్యక్షులు మంచాల అంజి, గౌరవ అధ్యక్షులు మీస వేణుగోపాల్, యూత్ ప్రధాన కార్యదర్శి మహేష్, మండల పేరిక యుత్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, స్టేట్ బోర్డ్ మెంబర్ మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధర్మరాజు, బొడ్డు గంగాధర్, నాయకులు, పెరీక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పోస్టల్ బ్యాలెట్ పేపర్ల పంపిణీ

### కొనసాగుతున్న మెడికల్ కౌన్సిల్ ప్రక్రియ



**సికింద్రాబాద్ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** 17 ఏండ్ల తర్వాత సుప్రీం కోర్టు ఆదేశాలతో నిర్వహించబడుతున్న తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ పేపర్ల పంపిణీ ముగిసిందని, ఓటు వేసిన బ్యాలెట్ పేపర్ ను నవంబర్ 30 లోగా చేరేటట్లు రిజిస్టర్ పోస్టు ద్వారా రిటర్నింగ్ ఆఫీసర్ కు పంపాల్సి ఉంటుందని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరోగ్య శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి. హనుమాన్లు తెలిపారు. టీఎస్ఎంసీ ఓటర్ల జాబితాలో పేరు ఉండి బ్యాలెట్ పేపర్ అందని ఓటర్లు తమ మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కాపీని, అడ్రస్ ప్రూఫ్ కొరకు ఆధార్ కార్డు కాపీని జతపరుస్తూ డూప్లికేట్ బ్యాలెట్ పేపర్ కొరకు రిటర్నింగ్ ఆఫీసర్ కు ఆధార్ కార్డు కాపీని జతపరరుస్తూ డూప్లికేట్ బ్యాలెట్ పేపర్ కొరకు రిటర్నింగ్ ఆఫీసర్ కు తమ రిక్వెస్ట్ ను పంపవచ్చని వివరించారు. ప్రయాసతో కూడిన ఈ ఓటింగ్ పద్ధతి వలన అనేక మంది డాక్టర్లు ఓటు వేసేందుకు ఆసక్తి చూపకపోవడం కొందరు అభ్యర్థులకు ప్రయోజనకరంగా మారిందని, వారు ఓటర్ల నుంచి బ్యాలెట్ పేపర్లను సేకరించి తమకు అనుకూలంగా ఓట్లు వేసుకొని రిటర్నింగ్ ఆఫీసర్ కు పంపుతున్నట్లు తెలిసిందని, మేధావులైన డాక్టర్లు ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. రానున్న కాలంలో ఎంబీబీఎస్ సీట్లు గణనీయంగా పెరగనున్నాయని, తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి ఆసుపత్రుల తనిఖీలు, తాఖీదులు, క్రమశిక్షణ చర్యలకు మాత్రమే పరిమితం కాకుండా అర్హతగల వైద్యుల ఎదుగుదలను, ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న నకిలీ వైద్యులను నియంత్రించవలసిన అవశ్యకత ఉందన్నారు. ప్యానెళ్ళతో తికమక పడకుండా, సమర్థత, అనుభవం , దక్షత, దీక్షత, నిబద్ధత, పోరాట పటిమ కలిగిన టీఎస్ఎంసీ పనితీరులో మార్పు తీసుకురాగల వైద్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## హరిత గణాంక సూచిలో మెరిసిన విద్యార్థులు

### అభినందించిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల ప్రిన్సిపల్ డాక్టర్ వై. సత్యనారాయణ



**జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజామంటలు):** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పర్యావరణ అంశాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచారు. వీరికి ఉన్నత విద్యా కమిషనర్ ప్రశంస పత్రాలతో పాటు గోల్డ్ మెడల్స్ ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణం పట్ల అవగాహనతో పాటు వచ్చే సవాలను ఎదుర్కోవడంలో మెలుకువలు సాధించాలని, ప్రశాంతమైన పర్యావరణం భవిష్యత్ తరాలకు అవసరమని, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపకులపై ఉందని పేర్కొంటూ, గ్రీన్ ఆడిట్ సెల్ కన్వీనర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఏ జ్యోతిలక్ష్మి గ్రీన్ ఆడిట్ సెల్ సభ్యులు సభ్యులు జి మానస, డాక్టర్ పడాల తిరుపతి లను అభినందించారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మసురు సుల్తానా, జంతు శాస్త్ర సహాయ ఆచారిరాలు డాక్టర్ కే కిరణ్ మై, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ హరి జ్యోతికౌర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం సత్య ప్రకాష్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ బాబు

**హుజురాబాద్ అక్టోబరు 28 (ప్రజామంటలు):** హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితెల ప్రణవ్ బాబు శనివారం తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఉదయాన్నే హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ తో పరిచయం చేసుకొని ప్రచారాన్ని మొదలుపెట్టారు, వారితో మాటా మంతి కలిపి రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తన తాతయ్య సింగపూర్ రాజేశ్వరరావు చేసిన పనులను ఓటర్లకు ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. యువకుడినైనా తనకు మద్దతు ఇస్తే అభివృద్ధి చేసి చూపెడతానని అన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. పలువురు వాకర్స్ అచ్చం మీరు మీ తాత రాజేశ్వరరావు లా ఉన్నారని అనగా ఆయన బాటలోనే నేను నడుస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని వివరించారు. ఈ సందర్భంగా వాకర్స్ తో కలిసి తాను కూడా గ్రౌండ్లో వాకింగ్ చేశారు. వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని నన్ను గెలిపిస్తే హుజురాబాద్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పలు టీ దుకాణాలు, కిరాణా షాపులకు వెళ్లి ప్రచారం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, కొలిపాక సారయ్య, తాళ్లపల్లి రమేష్ గౌడ్ కుమార్, పలువురు వాకర్స్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వొడితల ప్రణవ్ కి కాంగ్రెస్ టికెట్ రావటంతో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు




**జమ్మికుంట అక్టోబర్ 28 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వొడితల ప్రణవ్ ని ప్రకటించిన సందర్భంగ శనివారం హుజరాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మమ్మద్ సజ్జు ఆధ్వర్యంలో జమ్మికుంటలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వొడితల ప్రణవ్ ను ప్రకటించినందుకు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో ఆనందంగా ఉందని వొడితల ప్రణవ్ గెలుపు కొరకు ప్రతి కార్యకర్త ఒక్కొక్క సైనికుడిలా పనిచేస్తామని వివిధ పార్టీల కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి వొడితల ప్రణవ్ గెలుపుకోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకరి రమేష్, ఎగ్గని శ్రీనివాస్, ఇమ్రాన్, మహమ్మద్ సలీం, రవితదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ ఆధ్వర్యంలో దాడులు



**జమ్మికుంట అక్టోబర్ 28 (ప్రజామంటలు):** జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు ఎక్సైజ్ ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పట్టణ, వావిలాల గ్రామాల్లో దాడులు నిర్వహించగా పలువురు వద్ద మద్యం సీసాలు దొరికినట్లు ఎక్సైజ్ సీఐ అక్బర్ హుస్సేన్ తెలిపారు. మద్యం నిల్వ చేసిన వారిలో పల్ల వెంకన్న,బత్తిని రాణి,కట్కూరి సందీప్ వీరిపై కేసులు నమోదు చేసినట్టు టాస్కోర్స్ సిఐ కే నాగేశ్వరరావు తెలిపారు. వీరి వద్ద నుండి 64 మద్యం సీసాలు, 24 బీర్లు లభించినట్లు తెలిపారు. వీరిపై నాలుగు కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అక్బర్ హుస్సేన్ తెలిపారు. ఈ దాడులలో పాల్గొన్నవారు ఎక్సిజ్ ఎస్. ఐ. రమాదేవి, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య పీసీ పద్మావతి, విశ్వజ్ఞ పాల్గొన్నారు.

# ఇంటింటా కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం

### కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ..

### అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజామంటలు):** పట్టణంలోని 28, 36, 41 వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ కే ఓటు వేయాలని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అండగా నిలవాలని కోరారు.
కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలు వివరించారు.



**1) మహాలక్ష్మి:**

వయసుతో నిమిత్తం లేకుండా వివాహమైన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 2500.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.. రు.500 కే గ్యాస్ సిలిండర్..

**2) రైతు భరోసా:**

రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు ప్రతి ఏటా పెట్టుబడి సాయం కింద రైతులతోపాటు కౌలు రైతులకు కూడా ఏటా రు.15,000, వ్యవసాయ కూలీలకు ఏటా రు.12000.. వరి ధాన్యం మద్దతు ధరకు అదనంగా రు.500 బోనస్..


**3) గృహజ్యోతి:**

ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు.. 4) ఇందిరమ్మ ఇండ్లు: ఇల్లు లేని నిరుపేదలకు అర్హత ప్రాతిపదికన ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రు.5లక్షలు.. ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం.. 5) యువ వికాసం..విద్యార్థులకు రు.5 లక్షల విద్యా భరోసా కార్డు

**6) చేయూత:**

వృద్ధులు మహిళలు, వితంతులు, ఒంటరి మహిళలకు పెన్షన్ రు.4000,రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా రు.10 లక్షలు. సౌకర్యం కల్పిస్తామని భరోసానిచ్చారు. కళ్యాణ్ లక్ష్మి లక్ష రూపాయలకు అదనంగా నవ వధువుకు తులం బంగారం కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, బదుగు పద్మ రాజేందర్, కల్లేపల్లి దుర్గయ్య నక్క జీవన్, గాజుల రాజేందర్, రమేష్ రావు, హరికృష్ణ, వసంతరావు, మన్సూర్, నేహాల్, చాంద్ పాషా, బొల్లిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల టెన్త్ టాపర్ జంగా వీరవైష్ణవికి సన్మానం



**తరిగొప్పుల అక్టోబరు 28 (ప్రజామంటలు):** శ్రీ వివేకానంద ఉపాధ్యాయ పొదుపు సంఘం-నర్మెట్ట వారి ఆధ్వర్యంలో మండల నోడల్ అధికారి రామచందర్ అధ్యక్షతన ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ 2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వార్షిక ఫలితాలలో తరిగొప్పుల మండల టాపర్గా నిలిచిన విద్యార్థిని జంగా వీరవైష్ణవి ని సన్మానించి మెమెంటో మరియు నగదు ప్రోత్సాహకం అందజేసినారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు బత్తుల నరేందర్ మాట్లాడుతూ.... వివేకానంద ఆదర్శాలతో పయనిస్తూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించాలని లక్ష్యంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి షాద రవి, సభ్యులు పెద్దన్న, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో తరిగొప్పుల మండలంలోని మరియపురం, బొంతఘట్టు నాగారం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లోకి జనగామ నియోజకవర్గం సభ్యులు పార్టీలో చేరారు.

## నేడే జనగామ బాలయ్య 'పుస్తకాల ఆవిష్కరణ'



**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** సహజ కవి, విశ్రాంత ఆదర్శ ఉపాధ్యాయులు కొలిపాక బాలయ్య 85వ జన్మదిన సందర్భంగా నా జీవన ప్రస్థానం (ఆత్మకథ) జీవ విపంచిక (మినీ కవితలు) అనే పుస్తకాల ఆవిష్కరణ ఈనెల 29న ఏర్పాటు చేస్తున్నట్లు జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక తెలిపింది. ఈ సందర్భంగా శనివారం నాడు ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ పుస్తక ఆవిష్కరణతో పాటుగా విశిష్ట సేవా పురస్కారాల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. ఆదివారం ఓం సాయి గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి డాక్టర్ పోరెడ్డి రంగయ్య అధ్యక్షత వహిస్తారని, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో కవి కొలిపాక బాలయ్య, ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ, కో కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరాచారి, జరసం అధ్యక్షుడు అయిలా సోమనర్సింహచారి, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కార్యదర్శి లగిశెట్టి ప్రభాకర్, తెరసం జిల్లా అధ్యక్షులు పానుగంటి రామమూర్తి, డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, అల్లాడి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ వెనక వైపు మురుగునీరుతో కంపు.. కంపు...

### పద్మారావు నగర్ నడిరోడ్డుపై డ్రైనేజీ నీరు



**సికింద్రాబాద్ అక్టోబర్ 28 ( ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి వెనకవైపు పద్మారావునగర్ ప్రధాన రహదారి పైకి పక్కనున్న డ్రైనేజీ నీరు ఉబికివచ్చి, ప్రవహిస్తుండటంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. రోడ్డు పక్కన ప్రవహించే మురుగునీరు, గత 3 రోజులుగా ఏకంగా మెయిన్ రోడ్డు పైకి వచ్చి చేరుతుండటంతో స్థానికులతో పాటు ఈ దారివెంట నడిచే జనాలు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ కంపుతో ఈ ప్రాంతమంతా దుర్గంధం వ్యాపిస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై గతంలో చాలాసార్లు జీహెచ్ఎమ్సీ అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని వారు తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ కోసం నవంబర్ 7లోపు ఫారం-12(డి) సమర్పించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** పోస్టల్ బ్యాలెట్ కోసం అవకాశం కలిగి ఉండి, దానిని వినియోగించదల్చిన వారు నవంబర్ 7 వ తేదీ లోపు నిర్ణీత ఫారం-12(డి) భర్తీ చేసి సంబంధిత నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 80 సంవత్సరాల వయస్సు పైబడిన సీనియర్ సిటిజన్లకు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు, కోవిడ్ పాజిటివ్ కలిగిన వారికి ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు ఉందన్నారు. అదేవిధంగా అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందన్నారు. నవంబర్ 7వ తేదీ లోపు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించే ఫారం -12 (డీ)లను మాత్రమే పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఫారం -12 (డీ) దరఖాస్తులు నోడల్ అధికారి నుండి, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుండి పొందవచ్చని, ఎన్నికల సంఘం పోర్టల్ నుండి కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్.ఓ కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ) అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం ఇవ్వరని, ఓటరు జాబితాలో వారి పేరును పోస్టల్ బ్యాలెట్ కింద మార్కింగ్ చేయబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## సైలెంట్ ఓటిటిలోకి పెద్దకాపు



కొత్తబంగారు లోకం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, బ్రహ్మోత్సం, ముకుంద వంటి కుటుంబ చిత్రాల దర్శకుడిగా మంచిపేరు సంపాదించిన శ్రీకాంత్ అడ్డాల తనదైె శైలికి భిన్నంగా పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తీసిన పెద్దకాపు పార్ట్ 1 నెల రోజుల లోపే సైలెంట్‌గా డిజిటల్ స్ట్రీమింగ్ కు వచ్చేసింది. ఎన్నో అంచనాల మధ్య సెప్టెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చి నిరాశపర్చింది. అయితే తాజాగా ఈ చిత్రాన్ని ఓటీటీలో తీసుకు వచ్చారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో శుక్రవారం నుంచి స్ట్రీమ్ అవుతున్నది. అఖండ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నిర్మాత మిర్యాల శ్రీనివాస్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకు శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహించగా నూతన నటులు విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాత్సవలు హీరోహీరోయిన్లుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. 1980 దశకంలో ఆంధ్రలో ఎన్టీఆర్ పార్టీ స్థాపన, ఓ రెండు లంక గ్రామాలలో వర్గాల మధ్య ఆధిపత్యం కోసం జరిగిన రక్తపాతం చుట్టూ అల్లుకున్న కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. దర్శకుడు ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కించగా మొదటి భాగం పార్ట్1గా వినాయకచవితి సమయంలో విడుదల చేయగా అశించినంతగా ఫలితం ఇవ్వలేదు. అయితే ఈ క్రమంలో రెండో భాగం వచ్చేది లేనిది మేకర్స్ ఇప్పటివరకు ప్రకటించలేదు.

# హస్తంలో అసమ్మతి మంటలు

(ప్రజామంటలు - హైదరాబాద్ )

టికాంగ్రెస్‌లో రెండో జాబితా వెలువడడంతో ఆ పార్టీలో సెగలు పుట్టిస్తోంది. ఈ నేపథ్యంలోనే పలువురు ఆశావహులు కాంగ్రెస్ అధిష్ఠానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. టికెట్ రాని పలువురు ఆశావహులు ఒక్కొక్క రు ఒక్కో విధంగా తమ ఆగ్రహాన్ని కాంగ్రెస్‌పై చూపిస్తున్నారు. అందులో భాగంగా జూబ్లీహి ల్స్ టికెట్ ఆశించి భంగపడ్డ విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు ఏకంగా గాంధీభవన్‌పై దాడి చేయడంతో పాటు పార్టీ జెండాలను తగులబెట్టారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఒడోవిడత జాబితాలో 45 స్థానాలకు శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా ఆ స్థానాల్లో టికెట్ ఆశించి భంగపడి న నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి విధేయులుగా ఉంటూ చాలా కాలంగా పని చేస్తున్న తమను కాదని ఇతరులకు బరిలోకి దించాలన్న నిర్ణయాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. దీంతో అనేక చోట్ల టికెట్ దక్కని అసంతృప్త నేతలు అత్యవసరంగా తమ ముఖ్య అనుచరులు, కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. వారితో చర్చించి భవిష్యత్ నిర్ణయం తీసుకునేందు కు సిద్ధమయ్యారు. జిహెచ్ఎంసి పరిధితో పాటు పలు జిల్లాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ క్రమంలో పలువురు పార్టీకి రాజీ నామా చేస్తున్నారు. దీంతో ఎన్నికల వేళ నేతల రాజీనామాలు కాంగ్రెస్‌లో ఆందోళన కలిగిస్తున్నాయి. నేతలను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నా పార్టీని వీడాలని నిర్ణయించుకుం టున్నారు. ఒక్కో నియోజకవర్గంలో ఇద్దరు, ము గ్గురు నేతలు టికెట్ కోసం ప్రయత్నించి భంగపడ్డారు. అయితే నేతల అసంతృప్తులు ఇలా కొనసాగుతుంటే అధిష్ఠానం మాత్రం సర్వేల ఆధారంగానే టికెట్లు కేటాయించామని చెబుతోంది. మొదటి జాబితాపై అసంతృప్తులు చల్లారుతున్న తరుణంలో రెండో జాబితా విషయంలో అదే సీన్ కంటిన్యూ కావడం విశేషం.

### అసంతృప్తులతో భేటీ కానున్న డికె శివకుమార్

అధిష్ఠానం ప్రకటించిన 45 స్థానాల్లో దాదాపు సగానికి పైగా స్థానాల్లో అసంతృప్తి కనిపిస్తోంది. జానారెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన ఫోర్ మెన్ కమిటీ ఇప్పటికే కొంత మంది అసంతృప్తులతో మాట్లాడే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను చెబుతూ సర్దిచెబుతున్నట్లు సమాచారం. రెండో జాబితాపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేతల్లో జూబ్లీహిల్స్ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి, హుజురాబాద్ నుంచి బల్మూరి వెంకట్, అంబర్‌పేట నుంచి లక్ష్మణ్ యాదవ్, నూతి శ్రీకాంత్, మోతె రోహిత్, ఎల్లారెడ్డి నుంచి సుభాష్ రెడ్డి, ఎల్బీనగర్ నుంచి మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్, హుస్నాబాద్ నుంచి ప్రవీణ్‌రెడ్డి, సిద్దిపేట నుంచి భవానీరెడ్డి, ఆదిలాబాద్ నుంచి గండ్రత్ సుజాత, షాజీద్ ఖాన్, ఆసిఫాబాద్ నుంచి సరస్వతి, మక్తల్ నుంచి ఎర్ర శేఖర్, వనపర్తి నుంచి శివశంకర్ రెడ్డి, మేఘారెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, పరకాల నుంచి గాజర్ల అశోక్, ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కొండా మురళి, మునుగోడు నుంచి పాల్వాయి స్రవంతి, చలమల్ల కృష్ణారెడ్డి, పొన్న కైలాష్, పినపాక నుంచి సూర్యం, వరంగల్ వెస్ట్ నుంచి జంగా రాఘవరెడ్డి, మహేశ్వరం నుంచి పారిజాతారెడ్డి, దేవరకొండ నుంచి వడ్త్యా రమేష్ నాయక్, భోథ్ నుంచి రాథోడ్ బాపురావు, శేరిలిం గంపల్లి నుంచి జైపాల్, రఘునాథ్ యాదవ్, కంటోన్మెంట్ నుంచి మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, ఇబ్రహీం పట్నం నుంచి రామిరెడ్డి, నిజామాబాద్ రూరల్ నగేష్‌రెడ్డి ఉన్నారు.

### కన్నీళ్లు పెట్టుకున్న పలువురు ఆశావహులు

తాజాగా వడ్డేపల్లి సుభాష్ రెడ్డి కాంగ్రెస్ గుడ్బై చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎల్లారెడ్డి సీటును ఆయన ఆశించారు. కానీ రెండో జాబితాలో మదన్ మోహన్‌కు టికెట్ కేటాయించడంతో అసంతృప్తికి గురయ్యారు. ఈ సందర్భంగా టికెట్ దక్కనందుకు ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. అనుచరుల ముందు బోరును ఏడ్చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక వరంగల్ వెస్ట్ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ జంగా రాఘవరెడ్డి కార్యకర్తలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. మునుగోడు టికెట్ ఆశించి భంగపడిన చలమల కృష్ణారెడ్డి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంటి పోటీకి దిగబోతున్నట్లు ప్రకటించారు. మునుగోడు నియోజకవర్గంలో రాజగోపాల్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. జడ్చర్ల, నారాయణపేట్‌లో టికెట్ కోసం ఎర్ర శేఖర్ ప్రయత్నం చేయగా, గాలి అనిల్ నర్సాపూర్ టిక్కెట్ ఆశించి భంగపడ్డారు.

మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో గుర్తింపు లేదు: నగేష్ రెడ్డి

నిజామాబాద్ రూరల్ టికెట్ ఆశించిన టాలీవుడ్ స్టార్ హీరో నితిన్ మేనమామ నగేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## నర్సాపురంలో సర్కార్ బిజీ2 విత్తనములపై రైతు ప్రదర్శన క్షేత్రం

### పత్తి పంటలో అధిక దిగుబడినిస్తున్న జననీ సీడ్స్ సర్కార్ బిజీ 2

### జననీ సీడ్స్ జోనల్ మేనేజర్ పూల శివ కోటేశ్వరరావు

**జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు):** పత్తి పంటలో అధిక దిగుబడి కోసం జననీ సీడ్స్ సర్కార్ బిజీ విత్తనాలు మేలైనవని జననీ సీడ్స్ కంపెనీ జోనల్ మేనేజర్ పూల శివ కోటేశ్వరరావు అన్నారు. శనివారం జనగామ జిల్లా తరిగొప్పుల మండలం నర్సాపురం గ్రామంలో బెల్లం కనకయ్య పొలంలో జననీ సీడ్స్ వారి సర్కార్ బిజీ2 విత్తనాల రైతు ప్రదర్శన క్షేత్రంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సర్కార్ బిజీ విత్తనం కాయ లావుగా ఉంటుందని, ఎటువంటి బెట్ట పరిస్థితిని అయినా తట్టుకుంటుందని, రానున్న కాలంలో రైతులు జననీ సీడ్స్ వారి సర్కార్ విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందగలరని రైతులకు తెలిపారు. మా జననీ సీడ్స్ కంపెనీలో మరో రెండు రకాలు ఆకాష్ బిజీ, జైకిసాన్ బిజీ విత్తనాలు కూడా ఎంతో మేలు చేసే రకాలని రైతులకు వివరించారు. రైతు కనకయ్య తన 2 ఎకరాలలో సర్కార్ బిజీ 2 పత్తి పంట వేయగా పంట క్షేత్రం ప్రదర్శనకు సుమారు 20 గ్రామాల నుంచి 400 మంది రైతులు పాల్గొన్నారు. సర్కార్ పత్తి పంటను చూసిన రైతులు చాలా బాగుందని చెట్టుకు 80 నుండి 90 కాయలు వరకు ఉన్నాయని, సర్కార్ బిజీ పంటను చూసిన రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ సుదర్శన్ ఫర్టిలైజర్స్ డిపో వేణు, హనుమాన్ ట్రేడర్స్ వేణు, ఆర్ఎం వాసా శంకర్రావు మరియు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.




## 3 గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా?

# 24గంటలు కరెంట్ ఇచ్చే బిఆర్ఎస్ కావాలా..?

### సంక్షేమ ఫలాలన్నీ సక్రమంగా అందాలంటే బి.ఆర్.ఎస్ పార్టీకే అధికారం ఇవ్వండి

**కథలాపూర్ అక్టోబర్ 28 (ప్రజా మంటలు) :** అభివృద్ధి చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్నా ఒక్కసారి అవకాశం ఇవ్వండి...మూడేళ్ళలోపు మండలంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని కథలపూర్ మండల పర్యటనలో భాగంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావుహామీ ఇచ్చారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో బి ఆర్ ఎస్ ప్రచారం చేస్తూ, ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్, జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డితో కలిసి కథలపూర్ మండలంలోని తాండ్రియాల, అంబారిపేట, తుర్తి, పోసానిపేట, ఇప్పపల్లి, పోతారం, కలికోట గ్రామాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, మన బ్రతుకులు మరాలన్నా మళ్ళీ ఒకసారి సీఎం కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. మరి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 3గంటల కరెంట్ ఇస్తామని అంటున్నారని, మరి 24గంటలు కరెంట్ ఇచ్చే బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కావాలా...? 3గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని, మొన్నటికి మొన్న రైతు బంధు నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎన్నికల కమిషన్ కు లేఖ రాశాడని, ఇది రైతుల పొట్ట కొట్టే విధానం కదా అంటూ ప్రశ్నించారు. అందుకే రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, ఇతర ప్రభుత్వ పథకాలన్నీ అందరికి అందాలన్న బి.ఆర్.ఎస్ పార్టీకి మళ్ళీ ఒకసారి అధికారం ఇవ్వాలని సూచించారు. కథలాపూర్ మండలంలోని చాలా గ్రామాల్లో సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, ఒకసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే, గెలిచిన మూడేళ్లలో మండలంలోని అన్ని రకాల సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్లిన చల్మెడకు గ్రామంలోని మహిళలు యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలు ఆడుతూ, బోనాలతో ఒగ్గుడోలు కళాకారులు ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు. తాండ్రియాల గ్రామంలో గూండ్ల కులస్తుల అద్వర్యం లో సంప్రదాయ పద్ధతిలో చేపల వలలతో, మహిళలు బోనాలతో పలికిన స్వాగతం ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా ఆయా





గ్రామాల పర్యటనలకు వెళ్లిన చల్మెడ సమక్షంలో భారీ సంఖ్యలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. పలు కుల సంఘాల సభ్యులు రాబోయే ఎన్నికల్లో చల్మెడకే సంపూర్ణ మద్దతు తెలుపుతామంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అట్లాగే కథలపూర్ మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తులు చల్మెడకు మద్దతు తెలుపుతామంటూ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ సమక్షంలో ప్రమాణం చేశారు.

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి

## తాండ్రియాల, పోసానిపేట గ్రామాలలో నిరసన సెగ



**కథలాపూర్ అక్టోబర్ 28 (ప్రజా మంటలు) :** కథలాపూర్ మండలం తాండ్రియల్ గ్రామాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ నరసింహారావుకు నిరసన సెగ తగిలింది. పలు గ్రామాల్లో ప్రచారంలో భాగంగా తాండ్రియల గ్రామ ప్రచారంలో, కొంతమంది యువకులు, మహిళలు బిఆర్ఎస్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. వారిని ఆపేందుకు వెళ్లిన టిఆర్ఎస్ నాయకులను యువకులు మహిళలు ప్రశ్నల వర్షం కురిపించారు. గత ఐదు సంవత్సరాల క్రితం ఇచ్చిన మాట నెరవేర్చుకోలేని మీరు మళ్లీ మా గ్రామంలో అప్పుడు ఇచ్చిన హామీలే ఇవ్వడం ఏంటని, 2018లో ఇచ్చిన మాట ప్రకారం మా గ్రామానికి మీరు ఏం చేశారని, ఒక్క సీసీ రోడ్ అయినా కంప్లీట్ చేశారా అని నిలదీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానన్నారు కదా, ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని, దళిత బంధు బి ఆర్ ఎస్ నాయకులకు, కార్యకర్తలకు కాకుండా నిరుపేదలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మా ఊర్లో ఏం పని చేశారని మీరు గత ఎన్నికల్లో ఇచ్చిన పనులు హామీలు ఏవి పూర్తి చేశారు చెప్పాలంటూ ప్రశ్నించారు. అక్కడినుండి పోసానిపేట గ్రామానికి ప్రచారం చేసేందుకు రాగా, ఆ గ్రామంలో కూడా జనం రాకపోవడంతో అక్కడ ప్రచారం ఆపివేసి ఇప్పపెల్లి పోతారంలో ప్రచారం చేశారు.

## ఎట్టకేలకు 'టిల్లు స్క్వేర్' విడుదల తేది ప్రకటన




కల్ట్ బ్లాక్‌బస్టర్ 'డీజే టిల్లు'లో టిల్లు వంటి గొప్ప వినోదాత్మక పాత్రతో స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగెడ్డ అలరించారు. సిద్ధుని టిల్లు పాత్రలో మరోసారి చూడాలని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుండటంతో, సిద్ధు, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలిసి 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్‌ను రూపొందించాలని నిర్ణయించారు. వారు రెట్టింపు వినోదం మరియు మస్తీతో 'డీజే టిల్లు' సీక్వెల్ గా 'టిల్లు స్క్వేర్' ప్రకటించారు. ఎందరో ప్రేక్షకులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకుని, ఆసక్తిగా ఎదురుచూస్తున్నందున, మేకర్స్ హడావిడి చేయకుండా, ఒరిజినల్ కి ఏమాత్రం తగ్గకుండా పూర్తి వినోదాత్మకంగా మలచడానికి తమ సమయాన్ని వెచ్చిస్తున్నారు. నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ, 'టిల్లు స్క్వేర్' కల్ట్ స్టేటస్‌ను అందుకుంటుందని, ఆ దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు ఈ సినిమాను 2024 ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతున్నారు. 'టిల్లు స్క్వేర్''లో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తున్నారు. డీజే టిల్లులో నేహా శెట్టి పోషించిన రాధిక పాత్ర తరహాలో ఈ పాత్ర కూడా గుర్తుండిపోయేలా ఉంటుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ఇప్పటికే, ఈ సినిమా ప్రచార చిత్రాల్లో అనుపమ కనిపిస్తున్న తీరు పెద్ద చర్చనీయాంశంగా మారింది. రామ్ మిరియాల స్వరపరిచి, పాడిన 'టికెటే కొనకుండా...' అనే పాటను మేకర్స్ విడుదల చేయగా భారీ హిట్ అయ్యింది. 'టిల్లు స్క్వేర్' ఫిబ్రవరిలో విడుదల కానుంది. ఇది ఒరిజినల్ లాగానే మరోసారి ప్రేక్షకులను అలరిస్తుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహి స్తున్న ఈ చిత్రానికి సాయి ప్రకాష్ ఉమ్మడిసింగు సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. మల్లిక్ రామ్ 'టిల్ స్క్వేర్' సినిమా దర్శకుడు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సాయి సౌజన్య సహ నిర్మాత.

## ఈసారి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్

### జిగర్ తండ డబుల్ ఎక్స్ స్టిల్స్ వైరల్

కోలీవుడ్ నుంచి రాబోతున్న ఫన్ మాస్ ఎంటర్‌టైనర్ జిగర్ తండ డబుల్ ఎక్స్. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో కార్తీక్ సుబ్బరాజు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీలో రాఘవా లారెన్స్, ఎస్‌జే సూర్య ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సారి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్.. జిగర్ తండ డబుల్ ఎక్స్ వర్కింగ్ స్టిల్స్ వైరల్ కోలీవుడ్ నుంచి రాబోతున్న ఫన్ మాస్ ఎంటర్‌టైనర్ జిగర్ తండ డబుల్ ఎక్స్ . కోలీవుడ్ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు డైరెక్ట్ చేస్తున్నాడు. 2014లో యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన జిగర్‌తండ చిత్రానికి సీక్వెల్‌గా వస్తోంది. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో రాఘవా లారెన్స్, ఎస్‌జే సూర్య ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. జిగర్ తండ డబుల్ ఎక్స్ వర్కింగ్ స్టిల్స్‌ను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన జిగర్ తండ డబుల్ ఎక్స్ టీజర్ కు అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ సారి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ అని వర్కింగ్ స్టిల్స్ చెబుతున్నాయి. రాఘవా లారెన్స్ సర్‌ప్రైజ్ మాస్ లుక్‌లో, ఎస్‌జే సూర్య సూట్‌లో క్లాసీ లుక్‌లో డిఫరెంట్ షేడ్స్ లో కనిపిస్తూ సినిమాపై అంచనాలు



పెంచుతున్నారు. ఈ సినిమా దీపావళి సందర్భంగా థియేటర్లలో సందడి చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావాల్సి ఉంది. విడుదల టైం దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టారు చిత్ర యూనిట్ మెంబర్స్. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో పాపులర్ ప్రొడక్షన్స్ హౌజ్ సురేశ్ ప్రొడక్షన్స్‌తోపాటు ఏసియన్ సినిమాస్ విడుదల చేయనున్నట్టు ఇప్పటికే అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ చిత్రాన్ని కేరళలో ఎవరు విడుదల చేస్తారనేదానిపై కూడా క్లారిటీ ఇచ్చారు మేకర్స్. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ హోంబ్యానర్ కేరళలో విడుదల చేస్తుంది. సెట్స్‌లో ఎస్‌జేసూర్య, కార్తీక్ సుబ్బరాజు అండ్ టీం షూటింగ్ ప్యాకప్ చెప్తూ తీసిన వీడియోను షేర్ చేయగా.. నెట్టింట్లో హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని స్టోన్ బెంచ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తుండగా.. సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్నాడు.

prajamantalau daily pages (29-10)_times of varha main (13-2).qxd 10/29/2023 5:20 AM Page 7



# ఘనంగా అర్జున్ కూతురి ఎంగేజ్‌మెంట్





ప్రస్తుతం ఇండస్ట్రీలో పెళ్లి భాజాలు మోగుతున్నాయి. త్వరలో వరుణ్–లావణ్య త్రిపాఠీలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కానుండగా.. తాజాగా మరో సినీ సెలబ్రెటీ జంట పెళ్లి బంధంతో ఒక్కటి కానుంది. యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా పెద్ద కూతురు ఐశ్వర్య.. తమిళ నటుడు తంబీ రామయ్య కొడుకు, ఉమాపతి రామయ్యతో ఘనంగా ఎంగేజ్‌మెంట్ జరుపుకుంది. గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట అక్టోబర్ 27న చెన్నైలో అంగరంగ వైభవంగా నిశ్చితార్థపు వేడుక జరుపుకున్నారు. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులతో పాటు అత్యంత సన్నిహితులు హాజరయ్యారు. ప్రస్తుతం వీరి ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.అర్జున్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ రియాలిటీ షోలో ఉమాపతి పాల్గొనడంతో ఇరు కుటుంబాల మధ్య పరిచయం ఏర్పడిందట. ఈ క్రమంలో ఉమాపతి, ఐశ్వర్య మధ్య ప్రేమ చిగురించింది. ఇక ఇదే విషయాన్ని ఇంట్లో చెప్పడంతో వాళ్లు కూడా అంగీకరించారు. తంబీ రామయ్య తమిళంలో పేరున్న నటుడు. వందలాది సినిమాల్లో.. పెద్ద పెద్ద స్టార్ హీరోలతో నటించాడు. ఇక ఉమాపతి రామయ్య కూడా తమిళంలో నటుడిగా కొనసాగుతున్నాడు. హీరోగా ఉమాపతి రామయ్య నాలుగు సినిమలు చేశాడు. ఇక ఐశ్వర్య సర్జా మనకు సుపరిచితమే. ఆ మధ్య విశ్వక్ సేన్‌తో అర్జున్ ప్లాన్ చేసిన సినిమాలో హీరోయిన్‌గా ఐశ్వర్యనే నటించింది. వీళ్లకు సంబంధించిన కొన్ని సీన్ల షూటింగ్ కూడా పూర్తయింది. అయితే విశ్వక్‌కు, అర్జున్‌కు మధ్య విభేదాలు రావడంతో అర్థాంతరంగా షూటింగ్ ఆగిపోయింది. విశాల్ హీరోగా నటించిన పట్టత్తు యానై సినిమాతో ఐశ్వర్య సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ధీరుడు పేరుతో ఈ సినిమ డబ్ అయింది. ఆ తర్వాత 5ఏళు గ్యాప్ తీసుకుని అర్జున్ దర్శకత్వం వహించిన ప్రేమ బరహా సినిమాలో నటించింది.



# అంతా తమనే చేశాడు

## గుంటూరు కారంలో ఎన్నో విశేషాలు

మహేశ్ బాబు 'గుంటూరు కారం' చిత్రం ప్రారంభమైనప్పటి నుంచీ ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. హీరోయిన్ పూజాహెగ్డే బయటకు వెళ్లిపోయింది. తర్వాత తమన్ అవుట్ అన్నారు. కానీ తమన్ దానిపై క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమాకు ఆయన పని చేస్తున్నాడు. మూడో వ్యక్తి కెమెరామెన్ పి.ఎస్ .వినోద్ 50 శాతం చిత్రీకరణ పూర్తయ్యాక ఈ ప్రాజెక్ట్ వదిలి బయటకు వెళ్లారు. ప్రస్తుతం ఆ స్థానంలో మనోజ్ పరమహంస పనిచేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'గుంటూరు కారం' చిత్రం అవకాశం ఎలా వచ్చిందో తెలిపారు. "ఇన్నేళ్ల జర్నీల్లో అందరు హీరోలతో కలిసి చేస్తున్నావ్. మహేశ్ బాబు సినిమాకు ఎందుకు పనిచేయట్లేదు' అని సన్నిహితులు అడిగేవారు. అయితే ఈ చిత్రం నేను చేయడంతో వారందరికీ జవాబు దొరికినట్టే. కెమెరా గురించి అన్ని విషయాలు తెలిసిన వ్యక్తితో పనిచేయడం ఆనందంగా ఉంది. మహేశ్ బాబుతో పనిచేయడం సవాలే. 'గుంటూరు కారం' నుంచి పి.ఎస్. వినోద్ వైదొలగడానికి కారణమేంటో నాకు తెలీదు. నిఖిల్ హీరోగా నా మిత్రుడు భరత్ కృష్ణమాచారి 'స్వయంభూ' సినిమా తెరకెక్కిస్తున్నారు. 'లియో' తర్వాత నేను పనిచేయాల్సిన సినిమా కూడా అదే. నాకు మంచి మిత్రుడు అయిన తమన ఓ రోజు ఫోన చేసి 'గుంటూరు కారం' సినిమాకి పనిచేయాలన్నారు. నేను నా కమిట్‌మెంట్స్ గురించి చెబితే 'అదంతా మేం చూసుకుంటాం. ఇది చాలా ముఖ్యమైన సినిమా. తప్పకుండా రావాలి' అని అన్నారు. అలా ఇతర కమిట్‌మెంట్స్‌ను రీ షెడ్యూల్ చేసుకుని ఈ సినిమాలో భాగమయ్యా" అని అన్నారు. 'అతడు', 'ఖలేజా' తర్వాత మహేశ్– త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. హ్యాట్రిక్ విజయం కోసం త్రివిక్రమ్ కృషి చేస్తున్నారు. మహేశ సరసన శ్రీలీల, మీనాక్షి చౌదరి నాయికలు. 2024 సంక్రాంతి సందర్భంగా ఈ సినిమా జనవరి 12న విడుదల కానుంది. హారికా అండ్ హాసిని క్రియేషన్స పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మిస్తున్నారు.



# ఖైదీ చిత్రానికి 40 ఏళ్లు

## చిరంజీవి సినిమాల్లో కలెక్షన్ల స్టామిన

## ఖైదీ ప్రేక్షకుల గుండెల్లో ఎప్పుడూ బందీనే : చిరంజీవి

చిరంజీవి సినీ చరిత్రలో 'ఖైదీ' సినిమాకు ప్రత్యేక స్థానం ఉంటుంది. అప్పట్లో వచ్చిన కల్ట్ క్లాసిక్ సినిమా ఇది. అప్పటి వరకూ కమర్షియల్ ఫార్మెట్ వేరు. ఈ చిత్రం తర్వాత కమర్షియల్ సినిమా లెక్క మొత్తం మారిపోయింది. టాలీవుడ్ కలెక్షన్ల లెక్కల రూపురేఖల్ని మార్చేసిన సినిమా ఖైదీ. చిరంజీవి సినిమాల్లో కలెక్షన్ల స్టామినా చూపించిన సినిమా ఇది. చిరంజీవి, మాధవి జంటగా ఎ.కోదండరామిరెడ్డి దర్శకత్వం వహించారు. సంయుక్తా మూవీస్ పతాకంపై ధనుంజయరెడ్డి, కె.నరసారెడ్డి, ఎస్.సుధాకరరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. 'ఖైదీ' చిత్రం 1983 అక్టోబర్ 28న విడుదలైంది. అంటే నేటికి ఈ చిత్రం విడుదలై నాలుగు దశాబ్ధాలు పూర్తయింది. ఈ చిత్రంతో చిరంజీవి అభిమానుల గుండెలో శాశ్వత ఖైదీగా నిలిచిపోయారు. బెయిల్ దొరకని 'ఖైదీ' లా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో బందీ అయిపోయారు. ఖైదీ చిత్రం 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చిరంజీవి ట్వీట్ చేశారు. 'ఖైదీ' చిత్రం నిజంగానే అభిమానుల గుండెల్లో నన్ను శాశ్వత 'ఖైదీ'ని చేసింది. నా జీవితంలో ఓ గొప్ప టర్నింగ్ పాయింట్ ఆ చిత్రం. ఆ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించిన తీరు ఎప్పటికీ మరువలేను. ఖైదీ విడుదలై నేటికి 40 సంవత్సరాలైన సందర్భంగా ఆ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆ చిత్ర దర్శకులు ఎ.కోదండరామిరెడ్డిగారిని నిర్మాతలు సంయుక్తా మూవీస్ టీమ్‌ని, నా కోస్టార్స్ సుమలత, మాధవి మొత్తం టీమ్‌ను అభినందిస్తూ, అంత గొప్ప విజయాన్ని మాకు అందించిన తెలుగు ప్రేక్షకులు అందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని ట్వీట్‌లో చిరంజీవి పేర్కొన్నారు.

# శ్రీల లిప్‌లాక్ సినిమా ఏంటో తెలుసా?



శ్రీలీల ఇప్పుడు ఈ పేరు సౌత్ ఇండియా అంతటా మారుమ్రోగుతున్నది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఈ పేరు తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి వచ్చిన అతి కొద్ది సమయంలోనే టాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్ స్టేటస్ దక్కించుకుని తిరుగులేని అధిపత్యాన్ని చెలాయిస్తున్నది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా దజను సినిమాలను లైన్లో పెట్టింది. స్టార్ హీరోలు సైతం తన కాల్షీట్ల కోసం వేచి చూసేలా చేస్తు భారీ పారితోషకంతో వరుస ఆఫర్లతో దూసుకెళుతున్నది. శ్రీలీల సినిమాలో ఉంది అంటే దానికి ప్రేక్షకులను క్యూ కట్టేలా చేస్తున్నది. ఈ అమ్మడు దెబ్బకు అప్పడివరకు ఫుల్ బీజీగా ఉన్న పూజా హెగ్డే, రష్మిక మందన్న, రాశి ఖన్నాలు వేరే ఇండస్ట్రీల వైపు మళ్లేలా చేసిందంటే శ్రీలీల రేంజ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అమెరికాలో పుట్టి పెరిగిన ఈ పదహారణాల అచ్చ తెలుగమ్మాయి తల్లితో కలిసి బెంగళూరులో నివాసం ఉంటూ తన 16వ ఏటనే సినిమాలోకి అడుగుపెట్టింది. కన్నడలో రెండు సినిమాలు చేసి తెలుగులో సీనియర్ నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్‌కు జోడీగా ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు పర్యవేక్షణలో పెళ్లిసందడి చిత్రంతో 2019లో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయింది. ఆ తర్వాత 2021లో మాస్ మహారాజ రవితేజకు జతగా చేసిన ధమాకా బ్లాక్‌బస్టర్ కావడంతో ఇక ఈ ముద్దుగుమ్మకు వెను తిరిగి చూడాల్సిన అవసకరం లేకుండా పోయింది. వరుసబెట్టి బాలకృష్ణ, పవన్ కల్యాణ్, మహేశ్‌బాబు, రామ్, నితిҪ, వైష్ణవ్ తేజ్ వంటి స్టార్ హీరోల సినిమాలలో నటించేసి, మరో అరడజను సినిమాలను లైన్లో పెట్టింది. ఇందులో రామ్‌తో చేసిన స్కంద (హనెజీనిటజీ), బాలకృష్ణతో చేసిన భగవంత్ కేసరి విడుదల కాగా మరో నాలుగు సినిమాలు నెలకోటి చొప్పున థియేటర్లలోకి రానున్నాయి. అయితే ఇప్పటివరకు తన నటన, డ్యాన్సులతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్న ఈ బొమ్మ ఆదికేశవ సినిమా లోని లీలమ్మో సాంగ్ రిలీజ్ కార్యక్రమంలో పాల్గొనగా అక్కడ ఓ రిపోర్టర్ తెలుగులో లిప్‌లాక్ చేయాల్సి వస్తే ఏ హీరోతో చేస్తారని అడగ్గా నేను ఎప్పటికీ సినిమాల్లో లిప్‌లాక్, ఇంటిమేట్ సీన్లు చేయనని చేస్తే నా భర్తతోనే చేస్తానంటూ ఖరాకండీగా చెప్పింది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అవుతున్నది. అయితే ఈ స్టేట్మెంట్‌పై పలువురు నెటిజన్స్ స్పందిస్తూ 2019లో కన్నడలో విడుదలైన కిస్ (తెలుగులో లవ్ యూ ఇడియట్) అనే సినిమాలో ఆ చిత్ర హీరో విరాట్‌తో శ్రీలీల (హతీవవఒవవశ్రీజీ) లిప్‌లాక్ చేసిందని, అప్పుడే ఈ ముద్దు సీన్లలో నటించి ఇప్పుడు ఇలా మాట్లాడ డం ఎందు కంటున్నారు. అయితే ఈ క్రమంలోశ్రీలీల ఓ సినిమాలో ముద్దు సన్నివేశంలో చేసిన విషయం చాలా మందికి తెలియదంటూ ఓ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది.

# స్టేడియంలో డేవిడ్ భాయ్ పుష్ప స్టెప్పులు



డేవిడ్ వార్నర్ లైవ్ మ్యాచ్‌లో పుష్ప పాటకు స్టెప్పులేశాడు. ప్రపంచ కప్ 2023లో భాగంగా.. ధర్మశాలలో ఆస్ట్రేలియా–న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ లో వార్నర్ ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు పుష్ప స్టెప్పులు వేసి అభిమానులను సంతోషపరిచాడు. వార్నర్ డ్యాన్స్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. బౌండరీ లైన్ దగ్గర ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు.. వార్నర్ పుష్ప చిత్రంలోని పాటపై అద్భుతమైన స్టెప్పులు చేస్తున్నట్లు వీడియోలో చూడవచ్చు. వార్నర్ మూమెంట్స్ ను చూసి స్టాండ్స్‌లో కూర్చున్న అభిమానులు ఆనందంతో కేకలు వేశారు. అయితే వార్నర్.. పుష్ప సినిమాలోని పాటపై స్టెప్పులు వేయడం ఇదేం తొలిసారి కాదు. ఇంతకు ముందు కూడా చాలా సార్లు చేశాడు. అతను వేసిన స్టెప్పులు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిన సంగతి తెలిసిందే. వార్నర్ ఇప్పటివరకు టోర్నీలో మంచి ఫామ్‌లో కనిపించాడు. ఈ వరల్డ్ కప్ లో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అర్ధశతకం సాధించాడు. వార్నర్ 65 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో 81 పరుగులు చేశాడు. అంతకు ముందు నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 104 పరుగులు, పాకిస్థాన్‌పై 163 పరుగులు చేశాడు.

# కేవలం 59 బంతుల్లోనే రికార్డ్ సెంచరీ



ఆస్ట్రేలియా వర్సెస్ న్యూజిలాండ్ ప్రపంచ కప్ 2023లో ముఖాముఖిగా తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ ధర్మశాలలో జరుగుతోంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ 59 బంతుల్లో సెంచరీ సాధించి, ప్రత్యేక జాబితాలో చేరాడు. దీంతో టాస్ ఓడిన ఆస్ట్రేలియా 49.2 ఓవర్లలో 388 పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్ ముందు భారీ టార్గెట్ ఉంచింది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ 2023 ప్రపంచ కప్‌లోకి ఎంట్రీ ఇచ్చిన తొలి మ్యాచ్‌లోనే బీభత్సం సృష్టించాడు. ఈ టోర్నీలో తొలి మ్యాచ్‌లోనే అద్భుత సెంచరీ సాధించాడు. దీంతో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.2 ఓవర్లలో 388 పరుగులకు ఆలౌటైంది. ధర్మశాలలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ట్రావిస్ కేవలం 59 బంతుల్లో 100 పరుగులు పూర్తి చేశాడు. అతని తుఫాన్ ఇన్నింగ్స్ కారణంగా తన పేరును ప్రత్యేక జాబితాలో నమోదు చేసుకున్నాడు. ఇప్పుడు వన్డే క్రికెట్‌లో ఆస్ట్రేలియా తరపున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన నాలుగో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ జాబితాలో గ్లెన్ మాక్స్‌వెల్ మొదటి స్థానంలో ఉన్నాడు. ఇదే ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ 40 బంతుల్లో సెంచరీ చేసి తన పాత రికార్డును తానే బద్దలు కొట్టాడు. అంతకుముందు ఆస్ట్రేలియా తరపున వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన రికార్డు మ్యాక్స్‌వెల్‌పై ఉంది. 2015 ప్రపంచకప్‌లో శ్రీలంకపై మ్యాక్స్‌వెల్ 51 బంతుల్లో 100 పరుగులు పూర్తి చేశాడు. మ్యాక్స్‌వెల్ తర్వాత ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జేమ్స్ ఫాల్క్‌నర్ ఉన్నాడు. 2013లో బెంగళూరు వన్డేలో టీమిండియాపై ఫాల్క్‌నర్ 57 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఇప్పుడు ట్రావిస్ హెడ్ (59) తన పేరును నాలుగో స్థానంలో నమోదు చేసుకున్నాడు. ఆస్ట్రేలియా ట్రావిస్ హెడ్ సేవలను గత కొద్ది రోజులుగా కోల్పోయింది. సెప్టెంబర్‌లో ట్రావిస్ హెడ్ గాయపడ్డాడు. దీంతో గత నెల రోజులుగా ఆస్ట్రేలియా జట్టుకు దూరమయ్యాడు. ఇటీవలే భారత్‌కు తిరిగొచ్చాడు. ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా తన మొదటి ఐదు మ్యాచ్‌లలో కోల్పోయింది. ఓపెనింగ్ జోడీ వైఫల్యంతో కంగారూ జట్టు తన తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోవడానికి ఇదే కారణం. ట్రావిస్ రాక తర్వాత ఆస్ట్రేలియాకు ఓపెనింగ్ జోడీ సమస్య పరిష్కారమైంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com